# అనంతపురం/శ్రీ సత్యసాయి



తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

ఆదివారం 19 ఏప్రిల్ 2026 పేజీలు : 04


# మహిళా సాధికారతకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంది


**- వెలుగు యానిమేటర్లకు మొబైల్ ఫోన్ల పంపిణీ చేసిన మంత్రి**



యానిమేటర్లకు సెల్ ఫోన్లు అందజేస్తున్న మంత్రి

**పెనుకొండ ఏప్రిల్ 10 ప్రభాతవార్త**

మహిళల అభ్యున్నతి, సాధికారతకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి సవిత తెలిపారు. కూటమి ప్రభుత్వంలో మహిళల సంక్షేమానికి పలు కార్యక్రమాలు అమలు అవుతున్నాయని, మహిళలను గౌరవించే ప్రభుత్వంగా ఇది ముందుకు సాగుతోందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా, పెనుకొండలోని క్యాంపు కార్యాలయంలో మంత్రి సవిత పెనుకొండ నియోజక వర్గంలోని వెలుగు సంఘాల యానిమేటర్లకు 231 మొబైల్ ఫోన్లను పంపిణీ చేశారు. గ్రామీణ స్థాయిలో మహిళా సంఘాల కార్యకలాపాలు మరింత సమర్థవంతంగా నిర్వహించేందుకు, సమాచార మార్పిడి వేగవంతం చేసేందుకు, ఈచర్య దోహద పడుతుందని తెలిపారు. మహిళల ఆర్థిక స్వావలంబన కోసం ప్రభుత్వం వడ్డీ రహిత రుణాలు, స్వయం ఉపాధి అవకాశాలు, నైపుణ్యాభివృద్ధి శిక్షణలు వంటి పథకాలను అమలు చేస్తోందని తెలిపారు. అలాగే ఆరోగ్య, విద్యా రంగాల్లో మహిళలకు ప్రోత్సాహక కార్యక్రమాలు చేపడుతోందని తెలిపారు. మహిళల భద్రత, గౌరవం కోసం ప్రత్యేక చర్యలు తీసుకుంటూ సమగ్ర అభివృద్ధి దిశగా ప్రభుత్వం కృషి చేస్తోందని వివరించారు. వెలుగు సంఘాల బలోపేతం, డిజిటల్ సదుపాయాల కల్పన ద్వారా గ్రామీణ మహిళలకు కొత్త అవకాశాలు అందుబాటులోకి వస్తున్నాయని తెలిపారు. వెలుగు ప్రాజెక్ట్ ప్రధాన ఉద్దేశం పేదరిక నిర్మూలన అని, గ్రామీణ ప్రాంత మహిళలు స్వయంగా ఆర్థికంగా ఎదగడానికి ఇది దోహదపడుతోందని పేర్కొన్నారు. ఈ పథకం ద్వారా ఎన్నో కుటుంబాలు అభివృద్ధి సాధించాయని, మహిళలకు గౌరవం పెరిగిందని అన్నారు. ప్రతి ఇంటికి ఒక వ్యాపారవేత్తను తయారు చేయడమే ముఖ్యమంత్రి చంద్రబాబు లక్ష్యమని మంత్రి సవిత తెలిపారు. మహిళలే సమాజ అభివృద్ధికి కీలక శక్తి అన్న భావనతో కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతోందని మంత్రి సవిత తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సగర ఉత్తర కార్పొరేషన్ చైర్మన్ వెంకటరమణ, డిఆర్డిఏ పీడీ నరసయ్య, ఐబీడీపీఎం సత్యనారాయణ, ఏజీఎం హనుమేష్ బాబు, పెనుకొండ ఎపిఎం రవిచంద్రరాజు, నియోజకవర్గంలోని ఏపీ ఎం లు, ఇతర అధికారులు, రాష్ట్ర యాదవకార్పొరేషన్ డైరెక్టర్ కేశవయ్య, జిల్లా టిడిపి ప్రధాన కార్యదర్శి హనుమయ్య, లైవ్ స్టాక్ కార్పొరేషన్ డైరెక్టర్ వెంకటేశులు, మాజీ జెడ్పిటిసి బాలాజీ, మండల కన్వీనర్లు వెంకటేష్, గోవిందరెడ్డి , ఈశ్వర్ ప్రసాద్, అర్బన్ టిడిపి కన్వీనర్ శ్రీరాములు, టిడిపి సీనియర్ నాయకులు మాధవ నాయుడు, పట్టణ మహిళా అధ్యక్షురాలు రమణమ్మ, కూటమి నాయకులు, త్రివేంద్ర నాయుడు, బాబుల్ రెడ్డి, కృష్ణమూర్తి, బిజెపి నాయకులు రామకృష్ణ, జనసేన శ్రీదేవి, వెలుగు సీసీలు, వెలుగు సిబ్బంది పాల్గొన్నారు.






# జిల్లా పర్యటనకు విచ్చేసిన హైకోర్టు న్యాయమూర్తి

**- స్వాగతం పలికిన జిల్లా కలెక్టర్, జడ్జి, ఎస్పీ**



హై కోర్టు న్యాయమూర్తికి స్వాగతం పలుకుతున్న జిల్లా జడ్జి, ఎస్పీ

**అనంతపురం, ఏప్రిల్ 18 ప్రభాతవార్త బ్యూరో**

ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి, అనంతపురం జిల్లా అడ్మినిస్ట్రేటివ్ న్యాయమూర్తి జస్టిస్ బి.ఎస్.భానుమతి జిల్లా పర్యటనలో భాగంగా అనంతపురం జిల్లాకు విచ్చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు ఓ.ఆనంద్, జిల్లా జడ్జి ఈ.భీమారావు, జిల్లా ఎస్పీ పి.జగదీష్‌లు హైకోర్టు న్యాయమూర్తికి ఘన స్వాగతం పలికారు. జిల్లా పర్యటనకు విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి, అనంతపురం జిల్లా అడ్మినిస్ట్రేటివ్ న్యాయమూర్తి, జస్టిస్ బి.ఎస్.భానుమతిని స్థానిక ఆర్.అండ్.బి అతిథి గృహంలో శనివారం మర్యాద పూర్వకంగా కలిసి పూలమొక్క అందించి శుభాకాంక్షలు తెలియజేసి సమావేశంలో మాట్లాడారు.



హైకోర్టు న్యాయమూర్తితో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్, జడ్జి, ఎస్పీ

# రక్తదానం చేయండి - ఆపదలో ప్రాణదాతలు కండి

**- మెగా రక్తదాన శిబిరం విజయవంతం చేయాలి - సీఎం చంద్రబాబు జన్మదినాన్ని ఘనంగా నిర్వహించాలి - అధికారులతో ఎమ్మెల్యే సమీక్ష సమావేశం**





అధికారుల సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే సురేంద్రబాబు , పాల్గొన్న వివిధ శాఖల అధికారులు

**కళ్యాణదుర్గం, ఏప్రిల్ 18 ప్రభాతవార్త:**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధికి కృషి చేస్తున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జన్మదినాన్ని పురస్కరించు కుని ఈ నెల 20న మెగా రక్తదాన శిబిరాన్ని ఘనంగా నిర్వహించా లని కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు పిలుపు నిచ్చారు. ఈ సందర్భంగా నియోజక వర్గంలోని వివిధ శాఖల అధికారులతో శనివారం ప్రజావేదికలో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రానికి శాశ్వత రాజధానిగా అమరావతిని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న సీఎం చంద్రబాబు నాయుడు జన్మదినాన్ని ప్రత్యేకంగా జరుపుకోవాలని తెలిపారు. అదే రోజున ఉదయం 6 గంటల నుంచి రెడ్ క్రాస్, ఎన్టీఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో భారీ స్థాయిలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. నియోజకవర్గం మొత్తంలో 8 వేల మంది రక్తదాతలను సమీకరించి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని, ముఖ్యంగా యువత ముందుకు వచ్చి రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలవాలని పిలుపునిచ్చారు. అలాగే వివిధ శాఖల అధికారులు కూడా చురుకుగా పాల్గొని రక్తదానం చేయాలని సూచించారు. ప్రతి రక్తదాతకు రూ.3 లక్షల ప్రమాద భీమా సౌకర్యంతో పాటు స్టెయిన్‌లెస్ స్టీల్ వాటర్ బాటిల్ బహుమతిగా అందజేయనున్నట్లు తెలిపారు. రక్తదానం చేసేందుకు వచ్చే వారికి అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పిస్తామని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఆర్డీవో వసంత బాబు మాట్లాడుతూ రక్తదానం వల్ల బలహీనత వస్తుందనే అపోహలు విడనాడాలని సూచించారు. రక్తదానం చేయడం వల్ల కొత్త రక్త కణాలు ఉత్పత్తి అవుతాయని, ఆరోగ్యానికి కూడా మేలు జరుగు తుందని తెలిపారు. ఈ సమావేశంలో డీఎస్పీ రవిబాబు, మున్సిపల్ కమిషనర్ వంశీకృష్ణ భార్గవ్ తదితర అధికారులు పాల్గొన్నారు.

# రహదారులకు నిధులు ఇవ్వండి

**- మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డికి ఎమ్మెల్యే కాలవ విజ్ఞప్తి**

**రాయదుర్గం ఏప్రిల్ 18 ప్రభాతవార్త**

రాయదుర్గం నియోజకవర్గంలోని కిమీ 0/0 నుండి 24/0 వరకు ఉన్న కల్యం - శ్రీరంగాపురం రహదారిని డబుల్ లైన్ గా విస్తరించాలని రాష్ట్ర రోడ్లు మరియు భవనాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డికి ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు విజ్ఞప్తి చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జన్మదిన సందర్భంగా రాయదుర్గం నియోజకవర్గంలో ఎమ్మెల్యే చేపట్టిన ప్రగతి పండుగ కార్యక్రమంలో పాల్గొనడానికి విచ్చేసిన ఆయనకు నియోజకవర్గ పరిధిలోని వివిధ రహదారుల గురించి విన్నవిస్తూ ఎమ్మెల్యే వినతి పత్రాలు సమర్పించారు. కల్యం - శ్రీరంగాపురం ముఖ్యమైన మేజర్ డిస్ట్రిక్ట్ రహదారపై ట్రాఫిక్ తీవ్రంగా పెరుగుతోందని తెలిపారు. రాయదుర్గం–బళ్లారి రహదారి వంటి రెండు ముఖ్యమైన రాష్ట్ర రహదారులను కలపడంతోపాటు డి.హీరేహాల్ మండలాన్ని బొమ్మనహాల్ మరియు కనేకల్ మండలాలతో కలిపే ప్రధాన రహదారిగా ఉందని వివరించారు. ఈ మార్గం మధ్యన ప్రసిద్ధి చెందిన యాత్రా కేంద్రం మురుడి ఆంజనేయ స్వామి ఆలయం ఉన్నందున ఆంధ్రప్రదేశ్, కర్ణాటక మరియు ఇతర రాష్ట్రాల నుండి యాత్రికులు, ప్రముఖులు ఈ ఆలయాన్ని తరచూ సందర్శిస్తుంటారన్నారు. ప్రస్తుతం సింగల్ లైన్ గా ఉన్న ఈ రహదారిని డబుల్ లైన్ గా విస్తరణకు రూ.48కోట్లు అవసరమవుతాయని అధికారులు అంచనా వేసినట్లు వివరించారు. ఈ రహదారిపై పెరుగుతున్న ట్రాఫిక్ ను దృష్టిలో ఉంచుకొని డబుల్ లైన్ కు విస్తరించాలని విన్నవించారు. అలాగే నియోజకవర్గంలోని. డి.హిరేహాల్ - గవి సిద్దేశ్వరస్వామి దేవాలయం రోడ్ (0/0 నుండి 9/8 వరకు) అంచనా వ్యయం రూ.400.00 లక్షలు, ముస్తూరు - రామసాగరం - బోరంపల్లి రోడ్ నుండి ఉరవకొండ - కనేకల్ రోడ్ (సొల్లాపురం, కోవ్కుంట్ల మార్గంగా) (0/0 నుండి 5/0 వరకు) అంచనా వ్యయం రూ.250.00 లక్షలు, సోమలాపురం - మల్లికేథి రోడ్ (0/0 నుండి 4/260 మరియు 7/8 నుండి 11/240 వరకు) అంచనా వ్యయం రూ.360.00 లక్షలు, రాయదుర్గం - భూపసముద్రం రోడ్ (యూపలపర్తి క్రాస్ రోడ్, బెలోడు, రంగాచేడు, కలుగోడు మార్గంగా) ప్రత్యేక మరమ్మతులకు అంచనా వ్యయం: రూ.130.00 లక్షలు, బెలుగుప్ప - సొల్లాపురం రోడ్ (0/0 నుండి 11/650 వరకు) అంచనా వ్యయం రూ.600.00 లక్షలు కలిపి మొత్తం వ్యయం రూ.1740.00 లక్షలు మంజూరుకు ఆదేశాలు ఇవ్వాలని ఎమ్మెల్యే కాలవ కోరారు.



సమావేశంలో మాట్లాడుతున్న బీసీ జనార్దన్ రెడ్డి

# టీడీపీ రాష్ట్ర కార్యదర్శిగా నిమ్మల అంబరీష్

**- కోడికొండ చెక్ పోస్ట్ వద్ద భారీ స్వాగతం... ఎదురేగిన వందలాది వాహనాలు**
**- నిమ్మలకు పునర్వైభవం....కార్యకర్తలు, అభిమానుల హర్షాతిరేకాలు**
**- క్రేన్లతో గజమాలలు, అడుగడుగునా బాణాసంచా**
**- చిత్రావతి నది వద్ద తనయునికి ఆహ్వానం పలికిన నిమ్మల కిష్టప్ప**



ప్రచార రథంలో ఊరేగుతున్న నిమ్మల అంబరీష్

**గోరంట్ల ఏప్రిల్ 18 ప్రభాత వార్త.**

నందమూరి తారకరామారావు మొదటిసారి తెలుగుదేశం పార్టీ స్థాపించి, 18 నెలలకే అధికారం దక్కించుకున్నారు. కాగా అప్పటివరకు ఎమ్మెల్యే, ఎంపీ .అంటే ఎలా ఉంటారు అనేది తెలియని ప్రజల మధ్యలోకి ప్రజాప్రతినిధులు వచ్చే పరిస్థితి కల్పించారు. అదే విధంగా మండల వ్యవస్థ ఏర్పాటు చేసి ప్రజల్లో రాజకీయ చైతన్యం నింపారు. కేవలం ఒకటి, రెండు సామాజిక వర్గాలకు పరిమితమైన రాజకీయ పదవులుఅన్ని సామాజిక వర్గాలకు దక్కే విధంగా ఆయన పాలనలో నూతన అధ్యాయానికి తెరతీశారు. ముఖ్యంగా జనాభా లో 65 శాతం జనాభా ఉన్న వెనుకబడిన తరగతులు (బి.సి.) లకు ప్రాధాన్యత బాగా పెరిగింది. యువత, మేధావి వర్గాలు రాజకీయాల్లోకి రావాలని ఎన్ టి.రామారావు ఇచ్చిన పిలుపుకి మంది స్పందన లభించింది. ఈ క్రమములో డాక్టర్లు, ఇంజనీర్లు, ప్రొఫెసర్లు, లెక్చరర్‌లు లాంటి ఉన్నత పదవులలో ఉన్నవారు సైతం టీడీపీ లోకి వెల్లువలా వచ్చి చేరారు. ఆ విధంగా రాజకీయాల్లో ఆరంగేట్రం చేసిన వ్యక్తి నిమ్మల కిష్టప్ప. అప్పట్లో యువకుడిగా ఉన్న ఆయన మొదటిసారి మండలాధ్యక్షులుగా అనంతరం ఎమ్మెల్యేగా ప్రజాభిమానంతో

మిగతా 4లో...

# పేరూరు ప్రాజెక్ట్ పై భారీ వాహనాలు వెళ్తే సీజ్ తప్పదు



నిరసన వ్యక్తం చేస్తున్న దృశ్యం

**- ప్రాజెక్టు భద్రత, రైతుల శ్రేయస్సే నాకు ముఖ్యం: ఎమ్మెల్యే పరిటాల సునీత**
**- పేరూరులో జలధార, స్వర్ణాంధ్రస్వచ్ఛాంధ్ర కార్యక్రమం**
**- పేరూరు ప్రాజెక్టు, పెద్ద, చిన్నచెరువుల్లో పనులకు నిధులు తెస్తామన్న ఎమ్మెల్యే**

**రామగిరి, ఏప్రిల్ 18 ప్రభాతవార్త**

పేరూరు ప్రాజెక్టుపై భారీ వాహనాలు వెళ్తే సీజ్ చేయాలని, రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత ఆదేశించారు. రామగిరి మండలం పేరూరులో ఆమె శనివారం పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ముందుగా స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామంలో అధికారులు, నాయకులు స్వాగతం పలికారు. పచ్చదనం, పరిశుభ్రతపై ప్లకార్డులు ప్రదర్శిస్తూ.. ర్యాలీ నిర్వహించారు. పేరూరు బస్టాండ్ కూడలిలో పంచాయతీ పారిశుద్ధ కార్మికులతో కలిసి రోడ్లను ఊడ్చారు. అనంతరం మానవహారంగా ఏర్పడి మన గ్రామం మన వీధిని శుభ్రంగా పరిశుభ్రంగా ఉంచుకుంటామంటూ ప్రతిజ్ఞ చేయించారు. గ్రామంలోని దుకాణదారులు, రైతులు, గ్రామస్థులు పంచాయతీ సిబ్బందికి సహకరించి చెత్తను నిర్దేశిత ప్రదేశాలలో మాత్రమే వేయాలని, ఆ చెత్తను పంచాయతీ వారు తరలిస్తారని సూచించారు. తడి చెత్త, పొడి చెత్తను వేరు చేసి చెత్తబండికి ఇచ్చి గ్రామాన్ని శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ..పేరూరు పంచాయతీ కేంద్రం ఒక పట్టణం తరహాలో అభివృద్ధి చెందడం సంతోషకరమని అయితే ఇక్కడ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంలో నిర్లక్ష్యం కనిపిస్తోందన్నారు. దుకాణాలు, కూరగాయల వ్యాపారులు ఇళ్ల ముందు చెత్తను వేయడం సరికాదన్నారు. పారిశుద్ధ్య కార్మికులు ఎంత శుభ్రం చేసినా మనం సహకరించకపోతే పరిశుభ్రత అన్నది సాధ్యం కాదన్నారు. తాను గ్రామానికి వచ్చినప్పుడు పూలు చల్లుతూ, టపాసులు పేల్చుతూ పర్యావరణానికి హాని కల్గిస్తూ చెత్త పడేలా చేశారన్నారు. దీని వలన ప్రజలకు కూడా ఇబ్బంది పడే పరిస్థితి ఉందన్నారు. ఎవరైనా ఒకరు పూలహారం, శాలువ తీసుకొస్తే సరిపోతుందని, మిగిలిన డబ్బుతో ఎవరికైనా సాయం చేయవచ్చన్నారు. భవిష్యత్‌లో ఇలాంటివి లేకుండా చేయాలన్నారు. దేశంలో ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా చంద్రబాబునాయుడు గ్రామాలు, పట్టణాలు

మిగతా 4లో...

# ఇండియన్ ఆర్మీ సైనికుల ప్యారా జంపింగ్ శిక్షణలో అపశ్రుతి..!

**- ప్యారాచూట్‌లతో నేలపై దిగే సమయంలో నలుగురు సైనికులకు గాయాలు - ఆర్మీ హెలికాప్టర్‌లో హుటాహుటిన బెంగళూరులోని ఆర్మీ ఆసుపత్రికి తరలింపు**





2వేల అడుగుల ఎత్తులోంచి పారాచూట్‌ల సాయంతో కిందకు దూకుతున్న సైనికుల, చెట్టుపై పడిన ప్యారాచూట్

**ఉరవకొండ, ఏప్రిల్ 18 ప్రభాతవార్త**

ఇండియన్ ఆర్మీ సైనికులకు ఇచ్చే ప్యారా జంపింగ్ శిక్షణలో అపశ్రుతి చోటు చేసుకుంది. రాష్ట్ర సరిహద్దు విడపనకల్లు మండలం డోనేకల్లు సమీపంలో కర్నాటక రాష్ట్రంలోగల పరమదేవరహల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని కారేకల్–వీరాపూర్ గ్రామాల మధ్య విశాలమైన మైదానంలో ప్రతి ఏడాది తరహాలోనే శనివారం కూడా సైనికుల శిక్షణ ప్రారంభమైంది. ఈక్రమంలో ఆర్మీ విమానంలో దాదాపు 2వేల అడుగుల పైకివెళ్లి అక్కడి నుండి పారాచూట్‌ల సాయంతో నేలపైకి దిగే శిక్షణ కొనసాగుతున్న క్రమంలో వివిధ సాంకేతిక సమస్యలు, గాలివేగం నియంత్రణలేని కారణంగా నలుగురు సైనికులు వందల అడుగుల ఎత్తుపైనుంచి వేగంగా నేలపైకి పడటంతో వారి కాళ్లకు బలమైన గాయాలయ్యాయి. దీంతో అక్కడున్న శిక్షణ అధికారులు వెంటనే ఉన్నతాధికారులకు సమాచారం అందించి ఆర్మీ హెలికాప్టర్‌ను రప్పించి గాయపడిన వారిని హుటాహుటిన బెంగళూరులోని ఆర్మీ బేస్ క్యాంపులోని ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించినట్లు సమాచారం. అనుకోకుండా జరిగిన ఘటనతో ఆర్మీ శిక్షణ శిబిరంలో అలజడి చెలరేగగా మరో రెండు రోజులు జరుగాల్సిన శిక్షణ రద్దు చేసినట్లు విశ్వసనీయ వర్గాల ద్వారా తెలుస్తోంది.




గాయపడిన సైనికులను మిలిటరీ హెలికాప్టర్‌లో తరలిస్తున్న దృశ్యం

# "సెల్ మోహన రంగా"

**- అనంతలో "సెల్ జాతర" - దొరికిన చోరీ సెల్ ఫోన్లు**
**- రూ.1.60 కోట్ల 804 ఫోన్లు రికవరీ - బాధితుల మోముల్లో హర్షతిరేకాలు**

**అనంతపురం క్రైమ్ ఏప్రిల్ 18 ప్రభాతవార్త**

"నేటి ఆధునిక ప్రపంచంలో సెల్ఫోన్ అతిముఖ్యమైనదిగా మారింది. అలాంటి ఫోన్లను వినియోగదారులు అనేక సందర్భాల్లో పోగొట్టుకున్నారు. చాలా సందర్భాల్లో చోరీకి గురయ్యాయి దొంగలు తమ హస్తలాఘవాన్ని ప్రదర్శించి వేలాది ఫోన్లతో వడయించారు. మరి కొంతమంది ప్రయాణాల్లో ఆత్రుతగా బస్సులు రైళ్లల్లో దిగేటప్పుడు ఎక్కేటప్పుడు మరిచిపోయారు. ఇలా రకరకాలుగా మిస్ చేసుకున్న సెల్ఫోన్లను అనంతపురం జిల్లా పోలీసులు చాకచక్యంగా రికవరీ చేశారు. అత్యధిక సాంకేతిక పరిజ్ఞానంతో వాటి ఆచూకీ కనిపెట్టి తిరిగి బాధితుల వద్దకు వెళ్లి మరీ పంపిణీ చేయడం అభినందించదగ్గ విషయం. దీంతో బాధితుల కళ్ళ నుండి ఆనందభాష్పాలు రాలుతున్నాయి. సంతోషంతో ఉబ్బితబ్బిబ్బవుతున్నారు. "మీ మొబైల్ మీ ఇంటికి కార్యక్రమం ద్వారా రూ.1.60 కోట్లు విలువచేసే 804 ఫోన్లు అనంత పోలీసులు బాధితులకు అందజేశారు. జిల్లా ఎస్పీ జగదీష్ ఆదేశాలతో బాధితుల ఇంటికే వెళ్లి పోలీసు అధికారులు అందజేశారు. మొబైల్ ఫోన్ పోగొట్టుకున్నామనే బాధలు నుండీ బాధితులకు ఊరట కలిగింది. మిస్ అయిన ఫోన్ నేరుగా ఇంటికే పోలీసులు చేర్చడంతో అవధుల్లేని ఆనందంతో బాధితులు ఊగిపోయారు. జిల్లాలో ఇప్పటిదాకా చాట్ బాట్, మీ మొబైల్ మీ ఇంటికి కార్యక్రమాల ద్వారా రూ.27.75 కోట్ల విలువ చేసే మొత్తం 14,421 మొబైల్ ఫోన్లు బాధితులకు అందజేశారు. ఈ ప్రయాణం మార్చి 21, 2022 న జరిగిన మొదటి ప్రెస్ మీట్‌తో ప్రారంభమై, అప్పట్లో 131 మొబైల్ ఫోన్లు రికవరీ చేశారు. మొబైల్ ఫోన్లు పోగొట్టుకున్న ప్రజలు సులభంగా ఫిర్యాదు చేయడానికి అనంతపురం జిల్లా పోలీసులు ఖిచాట్‌బాట్ సేవనుఖి ప్రారంభించగా, ఖికేంద్ర ప్రభుత్వం సీఈఐఆర్ పోర్టల్నుఖిఅందుబాటులోకి తీసుకువచ్చింది. ఈ రెండు వేదికల ద్వారా రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 30,120 ఫిర్యాదులు అందినట్లు పోలీసు శాఖ గణాంకాల ద్వారా తెలుస్తోంది. రాష్ట్రంలోని ఇతర జిల్లాల నుంచి 2,833 మొబైల్ ఫోన్లు (18 జిల్లాలు) రికవరీ చేశారు. రికవరీ చేసిన మొబైల్ ఫోన్ల విలువ రూ. 499 నుంచి రూ. 1,41,000 వరకు ఉంది. ప్రస్తుతం పంపిణీ చేసిన 804 మొబైల్ ఫోన్లలోఅనంతపురం జిల్లా నుంచి: 760 ఫోన్లు, ఇతర జిల్లాల నుంచి: 38 ఫోన్లు, ఇతర రాష్ట్రాల నుంచి: 6 ఫోన్లు ఈ రికవరీ చర్యలు జిల్లా, రాష్ట్ర సరిహద్దులను దాటి దేశవ్యాప్తంగా విస్తరించాయి. ఆధునిక సాంకేతికత వినియోగంతో పాటు సమన్వయంతో పనిచేసిన పోలీస్ సిబ్బంది కృషి వల్ల ఈ విజయాలు సాధ్యమయ్యాయి.



జిల్లాలో రికవరీ చేసిన సెల్ ఫోన్లు



బాధితునికి సెల్ఫోన్ అందిస్తున్న సీఐ శ్రీకాంత్ యాదవ్

02ATP27_02ATP27.qxd 18-04-2026 PM 10:20 Page 1



# ఆలయానికి యువనేత రూ.50 వేలు విరాళం

హిందూపురం ఏప్రిల్ 18 ప్రభాతవార్త



విరాళామందిస్తున్న పవన్ కుమార్

శాసనసభ్యులు నందమూరి బాలకృష్ణ స్ఫూర్తితో పట్టణం లోని విద్యానగర్ నందు వున్న శ్రీ భూనీల సమేత కల్యాణ వెంకటేశ్వర స్వామి దేవాలయానికి తెలుగు యువత నియోజకవర్గం ఉపాధ్యక్షులు సితార పవన్ కుమార్ రూ. 50,000 విరాళంగా అందజేశారు. ఆలయం 12 వ వార్షికోత్సవం ఈనెల 29వ తేదీ ఉన్న సందర్భంగా అష్టబంధన మహా కుంభాభిషేక మహోత్సవము నిర్వహిస్తున్న సందర్భంగా ఆలయ కమిటీ ప్రతినిధులకు ఈ మేరకు విరాళాన్ని అందించారు.

# నీటిని ఆదా చేస్తే పన్నీరు - వృథా చేస్తే కన్నీరు

## ఎస్‌విజీఎం ప్రభుత్వం డిగ్రీ కళాశాలలో స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం



కార్యక్రమంలో మాట్లాడుతున్న ప్రిన్సిపల్ హర్షలత

కళ్యాణ్ దుర్గం టౌన్, ఏప్రి18, ప్రభాతవార్త

కళ్యాణదుర్గం పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రతినెల మూడవ శనివారం నిర్వహించే"స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర" కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపల్ హర్షలత అధ్యక్షత వహించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రతి నెల మూడవ శనివారం ఒక ప్రత్యేక అంశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న నేపథ్యంలో, ఈ నెల "ఆంధ్రప్రదేశ్‌లో నీటి వనరుల ప్రాధాన్యత" అనే అంశంపై కార్యక్రమం జరిగింది.వేసవి కాలంలో నీటి కొరత, నీటిని వృథా చేయకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఎన్ ఎస్ ఎస్ పీవో శ్రీధర్ మాట్లాడుతూ నీటి సంరక్షణ, భూగర్భ జలాల రీఛార్జ్ ప్రాముఖ్యతను వివరించారు. అలాగే వాటర్ పాజిటివ్ ఆంధ్రప్రదేశ్ లక్ష్యంగా భవిష్యత్ అవసరాల కోసం నీటిని నిల్వ చేయడం, నీటి కొరతను తగ్గించడం వంటి అంశాలపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని వాలంటీర్లకు సూచించారు.తదనంతరం స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేసి, నీటి వృథాను అరికట్టడం మన అందరి బాధ్యత అనే సందేశంతో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎన్ ఎస్ ఎస్ అధికారులు శ్రీధర్, రవిశంకర్, అధ్యాపకులు రాధాకృష్ణ, తిమ్మరాజు, విద్యార్థులు పాల్గొన్నారు.

# సమస్యల పల్లకిలో సాగిన మండల సర్వసభ్య సమావేశం

## సమస్యలే చర్చ - పరిష్కారం శూన్యం

## అధికారుల గైర్హాజరు పై సభ్యుల ఆగ్రహం

## వెలుగు శాఖ అధికారులు పనితీరుపై సభ్యులు అసంతృప్తి



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ లక్ష్మీదేవి సోమనాథ్ రెడ్డి

శెట్టూరు, ఏప్రిల్ 18 ప్రభాతవార్త



అదికారులను నిలదీసిన సభ్యులు

మండలకేంద్రంలో గల స్థానిక సమావేశ మందిరంలో నిర్వహించిన సర్వసభ్య సమావేశం సమస్యల పల్లకిలోనే సాగింది. ఎంపీపీ లక్ష్మీదేవి, సోమనాథ్ రెడ్డి ఎంపీడీఓ జిలాని భాషాల అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ప్రజా సమస్యలపై విస్తృత చర్చ జరిగింది. జడ్పిటిసి మంజునాథ్ సహా పలువురు సభ్యులు తమ తమ గ్రామాల్లో నెలకొన్న సమస్యలను సమావేశం దృష్టికి తీసుకువచ్చారు. విద్యుత్, హార్టికల్చర్, పశుపోషణ, రవాణా, రోడ్లు, భవనాల వంటి కీలక శాఖల అధికారులు గైర్హాజరు కావడం సభ్యుల్లో తీవ్ర అసంతృప్తిని కలిగించింది. గత సర్వసభ్య సమావేశంలో ప్రస్తావించిన సమస్యలు ఇప్పటికీ పరిష్కారం కాకపోవడంతో "సమస్యలు గాలికే వదిలేశారు" అంటూ సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రత్యేకంగా వెలుగు శాఖ పనితీరుపై సభ్యులు తీవ్రంగా మండిపడుతూ, ప్రజలకు ఉపయోగపడే విధంగా కార్యాచరణ లేకపోవడాన్ని ప్రశ్నించారు. సమస్యలపై చర్చలు సాగినా, వాటి పరిష్కారంపై స్పష్టత లేకపోవడం సమావేశాన్ని విమర్శల మయంగా మార్చింది. ఈ సందర్భంగా సభ్యులు సంబంధిత శాఖల అధికారులు సమావేశాలకు హాజరవుతూ ప్రజా సమస్యలను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. మొత్తంగా, ఈ సర్వసభ్య సమావేశం సమస్యల చర్చకే పరిమితమై, పరిష్కారాల విషయంలో నిరాశను మిగిల్చింది.ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ చెవుల క్రిష్టప్ప, ఆయా గ్రామాల ఎంపీటీసీ సభ్యులు హాజరయ్యారు.

# వినియోగదారులు వ్యాపారులచే మోసపోవద్దు

డి.హిరెహాళ్ ఏప్రిల్ 18 ప్రభాతవార్త



మాట్లాడుతున్న రాష్ట్ర వినియోగదారుల సంఘాల ఉపాధ్యక్షులు

అక్షయ తృతీయ సందర్భంగా బంగారు ఆభరణాలు కొనుగోలు చేసే వినియోగదారులు వ్యాపారుల చేతిలో మోసపోవద్దంటు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వినియోగదారుల సంఘాల ఉపాధ్యక్షులు, ఆదర్శపాఠశాల ప్రధానోపాధ్యాయులు రాచర్ల శ్రీనివాసులు తెలిపారు. శనివారం డి.హిరెహాళ్ మండలం సోమలాపురం ఆదర్శ పాఠశాల ఆవరణలో ఆయన మాట్లాడుతూ మెరిసేదంత బంగారం కాదని అక్షయతృతీయను పురస్కరించుకొని వినియోగదారులకు పలుహెచ్చరికలు చేశారు. అక్షయ తృతీయరోజున బంగారంకొనడం భారతదేశంలో శుభసూచకంగా భావిస్తారన్నారు. ఈ విశ్వాసాన్ని కొందరు బంగారు వ్యాపారులు ఆసరాగా తీసుకుని వినియోగదారులను మోసం చేసే ఘటనలు పెరుగుతున్నాయని ఈవిషయం వినియోగదారులు గుర్తుంచుకోవాలని ఆయన చెప్పారు. 24 క్యారెట్ బంగారం 99.9 శాతం స్వచ్ఛమైనదని, 22 క్యారెట్ 91.6 శాతం, 18 క్యారెట్ 75 శాతం, 14 క్యారెట్ 58.5 శాతం స్వచ్ఛత కలిగి ఉంటాయని తెలిపారు. సాధారణంగా నగల తయారీలో 22 క్యారెట్ బంగారమే ఎక్కువగా ఉపయోగిస్తారని, 916" అనే గుర్తు 22 క్యారెట్ బంగారం అని, అక్షయ తృతీయ సమయంలో ఎక్కువగా కనిపించే మోసాలలో తక్కువ క్యారెట్ బంగారాన్ని ఎక్కువగా చెప్పడమన్నారు. బిఐఎస్ హాల్‌మార్క్ లేకుండా అమ్మడం, నకిలీ హాల్‌మార్క్ ముద్రలు వేయడం, అధిక మేకింగ్ ఛార్జీలు వసూలు చేయడం, నగలలో రాళ్ల లేదా ఇతర లోహాలు కలిపి బరువు పెంచడం వంటి ఉన్నాయన్నారు. వినియోగదారులు బిఐఎస్ కేర్ యాప్‌లో హెచ్ యుఐడి నెంబర్‌ను నమోదు చేస్తే బంగారం యొక్క స్వచ్ఛత, బరువు లాంటి ఇతర పూర్తి వివరాలు తెలుసుకోవచ్చని ఆయన తెలిపారు. ఇది నకిలీ బంగారం నుండి రక్షణ పొందడానికి ఉపయోగకరమైన సాధనమని ప్రభుత్వం బంగారం హాల్‌మార్కింగ్‌ను దేశవ్యాప్తంగా తప్పనిసరి చేసిందని, నిబంధనలు ఉల్లంఘించే వ్యాపారులపై జరిమానాలు విధించడం, లైసెన్స్ రద్దు చేయడం వంటి చర్యలు చేపడుతుందని, నకిలీ హాల్‌మార్కింగ్ కేంద్రాలపై కూడా కఠిన చర్యలు కొనసాగించడం జరుగుతుందన్నారు. మెరిసేదంత బంగారం కాదనే సామెతను గుర్తుంచుకుని వినియోగదారులు భావోద్వేగంతో కాకుండా అవగాహనతో కొనుగోలు చేయాలని సమాచారం ఆధారంగా నిర్ణయం తీసుకోవాలని ఆయన సూచించారు.

# మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట

హిందూపురం టౌన్ ఏప్రిల్ 18 ప్రభాతవార్త



పనులను పరిశీలిస్తున్న అధికారులు

గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట వేయాలని పలువురు అధికారులు ఆదేశించారు. శనివారం హిందూపురం మండలం తూముకుంట గ్రామపంచాయతీలో స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర, వాటర్ పాజిటివ్ ఆంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎంపీడీవో, తూముకుంట ప్రత్యేక అధికారి దామోదరమ్మ, ప్రత్యేక అధికారి వెంకట్ నారాయణ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాల్లో పరిశుభ్రతకు పెద్దపీట వేయాలని, వేసవిని దృష్టిలో ఉంచుకుని నీటి సమస్య రాకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ప్రజల ఆరోగ్యం భద్రత గురించి చర్చించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో శివకుమార్, హౌసింగ్ డిఇ సునీత, పంచాయతీ కార్యదర్శి కెంచరాయప్ప, మాజీ సర్పంచ్ రత్నమ్మ, చిన్న వీరప్ప, పాల్గొన్నారు.

# రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం

హిందూపురం టౌన్ ఏప్రిల్ 18 ప్రభాతవార్త



పనులను పరిశీలిస్తున్న వార్డు ఇన్చార్జ్ అశోక్ కుమార్

హిందూపురం మున్సిపాలిటీ నాలుగవ వార్డు త్యాగరాజు నగర్ లో శనివారం సిసి రోడ్ల నిర్మాణ పనులను వార్డు ఇంచార్జ్ ఎన్.టి అశోక్ కుమార్ తదితరులు ప్రారంభించారు. ఈ సందర్భంగా నాలుగవ వార్డు టిడిపి ఇంచార్జ్ అశోక్ కుమార్ మాట్లాడుతూ గత 30 సంవత్సరాలుగా ఈ ప్రాంతంలో రోడ్లు అభివృద్ధి పనులు జరగలేదని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ సహకారంతో త్యాగరాజ నగర్ లో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామని దీనికి కారణమైన ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ కు కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో వార్డులో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు వేగంగా చేపడుతామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సమీవుల్లా, విజ్జి బాబు, బుడ్డప్ప, రమేష్ బాబు, ఐ టీడీపీ నవీన్, రాజేంద్ర నాయుడు, స్థానికులు పాల్గొన్నారు.

# అధికారుల నిర్లక్ష్యానికి బీటీపీ కాలువ రైతులకు శాపం

## అక్రమంగా నీరు తరలిస్తున్న పట్టించుకోని అధికారులు

## భైరవాణి తిప్ప కాలువ వైపు కన్నెత్తి చూడని అధికారులు

బ్రహ్మసముద్రం ఏప్రిల్ 18 ప్రభాతవార్త



నీరు లేక ఎండిన వరి

మండలం వరిది లోని భైరవాణి తిప్పా ప్రాజెక్టుకు ఉన్న కుడి కాలువకు రైతులు పంటల సాగు కోసం చెలిమేపల్లి నుండి గుండి వేంవల్లి వరకు రైతులకు సాగునీరు అందించాలని సాగు నీటి సంఘం నిర్ణయానికి అనుగుణంగా రైతులు తమ పొలాల్లో వరి మొక్కజొన్న పంటలు సాగు చేసినా రైతులకు నిరాశ ఎదురయింది గత నెల రోజులుగా సరిగా నీరు రైతుల పొలాలకు అందక రైతుల ఇబ్బంది పడుతున్న విషయం ఇరిగేషన్ అధికారులకు చెప్పిన పట్టించుకోవడంలేదని రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తూ భైరవని తిప్పకుడి కాలువలు అక్రమంగా నీటిని మోటార్ల ద్వారా తరలిస్తున్న మోటర్లు పైపులను భుడిమేపల్లి రైతులు వందలాది మంది రైతులు ట్రాక్టర్లతో వచ్చి అక్రమంగా నీటిని తరలిస్తున్న మోటర్లు పైప్ లైన్లను ధ్వంసం చేసి ట్రాక్టర్లు వేసుకొని నీటి కోసం రైతులు రైతులు గొడవలు పడుతుంటే ఇరిగేషన్ అధికారులు మాత్రం తమకేమీ పట్టనట్టు వివరిస్తున్నారని రైతుల ఆవేదన వ్యక్తం చేశారు విషయాన్ని ఇరిగేషన్ అధికారులకు తెలిపిన తమకు సంబంధం లేదని చెప్పినట్టు రైతులు ఆవేదన వ్యక్తం చేశారు వేలాది రూపాయలు పెట్టుబడులు పెట్టి పంటలు పెట్టిన రైతులకు న్యాయం చేయాల్సిన అధికారులు వేలకు వేలు జీతాలు తీసుకుంటూ నిద్ర మత్తులో ఉన్నారని రైతుల ఆవేదన వ్యక్తం చేశారు ఇరిగేషన్ అధికారులకు సంబంధం లేనప్పుడు భైరవాణి తిప్పకుడి కాలువ కు సాగునీటి విడుదల చేసిన అధికారులు దాని రక్షణ రైతుల పక్షాన నిలవకుండా నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం పై రైతుల ఆవేదన వ్యక్తం చేశారు.



బీటీపీ కాలువలో అక్రమంగా వేసుకున్న మోటార్లను తరలిస్తున్న దృశ్యం

# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135 వ జయంతి సందర్భంగా ఘన నివాళులర్పించిన బిజెపి నాయకులు.

రొద్దం ఏప్రిల్ 18 ప్రభాత వార్త.



అంబేద్కర్ ను ఉద్దేశించి మాట్లాడుతున్న బిజెపి నాయకులు

మండల కేంద్రమైన రొద్దంలో మండల బిజెపి నాయకులు డాక్టర్ బి.ఆర్అంబేద్కర్ 135 వ జయంతి సందర్భంగా పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు ఈ సందర్భంగా నాయకులు దొంతి లక్ష్మీనారాయణ గుప్తా చల్లా అరుణ్ కుమార్ లు మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భారత రాజ్యాంగ సృష్టికర్త ఆయన ప్రవేశపెట్టిన రాజ్యాంగాన్ని ఈ రోజున ప్రతి ఒక్కరూ పాటిస్తూ ఉన్నామని అంబేద్కర్ భారతదేశానికే కాకుండా యావత్ ప్రపంచానికే ఆదర్శప్రాయంగా నిలిచాడని అంబేద్కర్ గొప్ప మహోన్నత వ్యక్తి అని ఈరోజు ఈ కార్యక్రమాన్ని జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందని తెలియజేయడం జరిగింది అనంతరం బస్టాండ్ ఆవరణలో అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమంలో ఓబిసి జిల్లా కార్యదర్శి తోకట రవిశంకర్ మండల అధ్యక్షుడు ఈ పవన్ కుమార్ మండల ప్రధాన కార్యదర్శులు ఏం తిప్పేస్వామి మనోహర్ కోశాధికారి రాజు పట్టణ అధ్యక్షులు కే ప్రకాష్ రుద్రమ నాయుడు నరేష్ జే వేణు మోహన్ రాజు తదితరులు కార్యక్రమంలో పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# మురడి అంజన్నకు భక్తులు ప్రత్యేక పూజలు

డి.హిరెహాళ్ ఏప్రిల్ 18 ప్రభాతవార్త



ప్రత్యేక కాలంకరణలో దర్శనమిచ్చిన మురడి ఆంజనేయస్వామి నామస్మరణం భక్తుల నోటి వెంట మారు మోగింది. శనివారం డి.హిరెహాళ్ మండలం మురడి గ్రామంకు భక్తులు మూలవిరాట్ ఆంజనేయస్వామి దర్శనార్థమై తరలివచ్చి స్వామివారికి ప్రత్యేక పూజలు చేయించి ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేస్తూ మొక్కులు తీర్చుకున్నారు. ఆలయ అర్చకులు రామాంజనేయులు, పవన్ కుమార్ ల ఆధ్వర్యంలో మూలవిరాట్ ఆంజనేయస్వామి విగ్రహమును వేకువ జామునే శుభ్రపరచి ప్రత్యేకంగ అలంకరించారు. అనంతరం అర్చకులు ముందుగా స్వామివారి కి సుప్రభాత సేవతో పూజలు ప్రారంభించి పంచామృతాభిషేకం, విశేష పుష్పాలంకరణ, ఆకుపూజ, కలశాలంకరణ, స్వామివారికి మహా నివేదన, తదితర ఆర్జిత సేవలు పూజలతో పాటు కుంకుమార్చన లాంటి ప్రత్యేక పూజలు నిర్వహించి మహా మంగళహారతి అనంతరం భక్తులకు తీర్థ ప్రసాద వినియోగం గావించారు. ఆంజనేయస్వామిని దర్శించుకునేందుకు జిల్లాలోని పలు ప్రాంతాల భక్తులు, మండలంకు సరిహద్దున ఉన్న పొరుగు రాష్ట్రమైన కర్ణాటకలోని బళ్లారి, చిత్రదుర్గ తదితర ప్రాంతాల నుండి భక్తులు తరలివచ్చి స్వామివారికి మొక్కులు తీర్చుకున్నారు. మరికొందరు భక్తులు స్వామివారికి ప్రత్యేక పూజలు చేయించి మొక్కుబడులు తీర్చుకొని స్వామివారి సేవలో తరించారు.

# మీ మొబైల్ మీ ఇంటికి కార్యక్రమం

## బాధితుల ఇంటి వద్దకే వెళ్ళి మొబైల్ ఫోన్లను పోలీసులు

కంబదూరు, ఏప్రిల్ 18, ప్రభాతవార్త



బాధితులకు మొబైల్ ఫోన్లను అందజేస్తున్న పోలీసులు

ప్రజలు పోగొట్టుకున్న మొబైల్ ఫోన్లను ట్రాకింగ్ , టెక్నికల్ పరిశోధన , సైబర్ విభాగం సహకారంతో గుర్తించి నేరుగా యజమానులకు చేరవేయాలనే లక్ష్యంతో "మీ మొబైల్ - మీ ఇంటికి" అనే ప్రత్యేక ప్రజాహిత కార్యక్రమాన్ని జిల్లా ఎస్పీ జగదీష్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భాగంగా శనివారం కంబదూరు మండలం పోలీస్ స్టేషన్ పరిధిలోని గూళ్యం, అండేపల్లి, ములకనూరు, గుద్దెళ్ళ గ్రామాల్లో మొబైల్ ఫోన్లు పోగొట్టుకున్న బాధితుల ఇళ్ల వద్దకే పోలీసులు వెళ్లి మొబైల్ ఫోన్లను అందజేశారు. జిల్లా ఎస్పీ జగదీష్ ఆదేశాల మేరకు ఎస్ఐ లోకేష్ సిబ్బందితో కలిసి ఈ పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు.పోలీసులు నేరుగా ఇంటి వద్దకే వచ్చి పోగొట్టుకున్న ఫోన్లను అందజేయడంతో బాధితులు ఆనందం వ్యక్తం చేశారు. జిల్లా ఎస్పీ జగదీష్‌తో పాటు పోలీసు సిబ్బంది సేవలను అభినందిస్తూ కృతజ్ఞతలు తెలిపారు.దీంతో ప్రజల్లో పోలీసులపై నమ్మకం మరింత పెరుగుతుందని ప్రజలు అంటున్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఆర్ఎంపీలు ఆలోపతి వైద్యం చేస్తే చట్టబద్ధ చర్యలు తప్పవు



మాట్లాడుతున్న వైద్యులు కంచె లక్ష్మీనారాయణ

రాయదుర్గం ఏప్రిల్ 18 ప్రభాతవార్త

పట్టణంలోని పలు ఆర్ఎంపీలు ఆలోపతి వైద్యం చేస్తే చట్టపరమైన చర్యలు తప్పవని జిల్లా డిప్యూటీ మాస్ మీడియా అధికారి లక్ష్మీనారాయణ హెచ్చరించారు ప్రజారోగ్యాన్ని దెబ్బతీస్తున్నారన్న మీడియా ద్వారా సమాచారం వచ్చిన వార్తల పట్ల స్పందిస్తూ శనివారం బం బం స్వామి లేఔట్ లోని ఆరోగ్య కేంద్రంలో ఫస్ట్ ఎయిడ్ నిర్వాహకులకు అవగాహన కల్పించారు . ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు వైద్యాధికారులు డాక్టర్ రాజేంద్రప్రసాద్, డాక్టర్ రమేష్ డాక్టర్ యశ్వంత్ రాజ్ పాల్గొని ఆర్ఎంపీలకు పలు సూచనలు చేశారు. ప్రథమ చికిత్స కాకుండా మాత్రలు, మందులు ఇవ్వడం, ఇంజక్షన్లు వేయడం క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ చట్టం ప్రకారం విరుద్ధమని చెప్పారు. ప్రథమ చికిత్స లో శిక్షణ పొందిన ఆర్ఎంపీలు ఆలోపతి వైద్యం ఎలా చేస్తారని ప్రశ్నించారు. దీనిపై జిల్లా వ్యాప్తంగా అనేక ఫిర్యాదులు అందుతున్నాయని ఆలోపతి వైద్యం చేస్తున్నట్లు నిరూపణ అయితే ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశాలు ఉన్నాయని గుర్తు చేశారు. తెలిసి తెలియని వైద్యం వల్ల పలువురు రోగులు జిల్లా వ్యాప్తంగా ఆరోగ్యపరంగా నష్టపోయిన సందర్భంగా చాలా ఉన్నాయని చెప్పారు. ఆర్ఎంపీలు ప్రథమ చికిత్సకి పరిమితం కావాలని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆర్ఎంపీలందరికీ నిబంధనలు వివరిస్తూ నోటీసులు జారీ చేశారు. కొందరు ఆర్ఎంపీలు అర్హత కలిగిన వైద్యుల పేర్లతో బోర్డ్ ప్రదర్శిస్తూ రోగులను తప్పుదోవ పట్టిస్తున్న విషయాన్ని గుర్తించారు.ఈ కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణ అధికారి రామాంజనేయులు ఆరోగ్య సహాయకులు ఎర్రి స్వామి తదితరులు పాల్గొన్నారు.

# సంఘాల మహిళల అభివృద్ధికి ప్రభుత్వం ఎంతగానో చేయూతనిస్తుంది

## : ఎంపీడీవో విజయసింహారెడ్డి



మాట్లాడుతున్న ఎంపీడీవో విజయసింహారెడ్డి

కనేకల్లు ఏప్రిల్ 18 ప్రభాతవార్త

ప్రభుత్వము ప్రతి ఒక్కరికి సహాయపడుతుందని డ్వాక్రా ద్వారా రుణాలు పొంది జీవనోపాధి పొందాలని మహిళలకు ఎంపీడీవో విజయసింహారెడ్డి సూచించారు.వార్షిక రుణ ప్రణాళికలో భాగంగా మూడవ రోజు కనేకల్ లోని వెలుగు ఆఫీసు నందు వార్షిక రుణ ,జీవనోపాదుల ప్రణాళిక కార్యక్రమం నకు హాజరైన ఈ నారీలు/సి ఆర్‌పి లకు , వివోఏలకు శిక్షణ కార్యక్రమం శనివారం స్థానిక వెలుగు కార్యాలయంలో నిర్వహించారు. ఈ కార్యక్రమం నకు స్థానిక ఎంపీడీఓ విజయసింహా రెడ్డి పాల్గొన్నారు. 202627 సంవత్సరం మంచి ప్రణాళికతో ముందుకెళ్లాలని చెప్పారు విస్తృతస్థాయిలో ఫీల్డ్ స్థాయిలో చర్చ జరిగితే ప్రతి మహిళ జీవనోపాదుల పెంపుదలకు సహకరిస్తుందని ఇతర అవసరాలు ఏమున్నాయానేది తెలుసుకొని సభ్యుల అవసరం మేరకు లోన్ ఏర్పాటు చేయాలని చెప్పారు. అందుబాటులో ఉన్న ఈ నారి , సిఆర్‌పి లు అందరి సహకారంతో పనిచేయాల్సిన ఉంటుందని చెప్పారు. ప్రతి గ్రామ సంఘమునకు 20 మంది సభ్యులను పారిశ్రామికవేత్తలుగా తయారుచేసి వారి ద్వారా మరి కొంతమందికి ఉపాధి కల్పించాలని అన్నారు.జిల్లా స్థాయిలో పై అధికారులు చెబుతున్నటువంటి సూచనలు పాటించి ఎప్పటికప్పుడు మహిళా సంఘ సభ్యుల అభ్యున్నతి కొరకు పని చేయవలసి ఉంటుంది గతంలో వారి యొక్క అర్హతను బట్టి సంఘానికి అవసరమైన రుణ మొత్తము అందించాలని చెప్పారు అయితే ఈ సంవత్సరం 50 శాతం మందికి మండల సమాఖ్య నిధులు మిగిలిన 50శాతానికి బ్యాంకు రుణాలు ఇచ్చే ఏర్పాటు చేయాలని సమకూర్చాలని తెలిపారు వ్యవసాయము వ్యవసాయేతర కార్యక్రమాలను సంఘ సభ్యులకు విస్తృతంగా తెలియజేయాలని చెప్పారు. అంతేకాకుండా ప్రస్తుతం జరుగుతున్న జనాభా గలన కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ స్వీయ గణన చేసుకోవాలని ఈనెల 16నుండి 30 తేదీ లోపల పూర్తి చేయాలని ఎంపీడీవో సూచించారు. ఏపీఎం ఆంజనేయులు మాట్లాడుతూ హాజరైన ఈనారి సీఆర్పీలు మరియు వివోఏలు ప్రత్యేక శ్రద్ధతో పని చేస్తే మండలం మంచి స్థాయిలో ఉంటుందని చెప్పారు ఈకార్యక్రమంలో సీసీలు గోవింద్ తిప్పేస్వామి ఎర్రిస్వామి చంద్రశేఖర్ తిమ్మారెడ్డి హునుమ్నారు స్వామి పాల్గొన్నారు.

# రూ. 1.44 కోట్లతో శానిటేషన్ కాంపాక్ట్ వాహనాలు

## ప్రారంభించిన డాక్టర్ సురేంద్ర



వాహనాలు ప్రారంభిస్తున్న డాక్టర్ సురేంద్ర

హిందూపురం ఏప్రిల్ 18 ప్రభాతవార్త



కంపాక్ట్ వాహన పనితీరు పరిశీలిస్తున్న దృశ్యం

స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ నిధులు రూ.1.44 కోట్ల వ్యయంతో కొనుగోలు చేసిన రెండు భారీ శానిటేషన్ కంపాక్ట్ వాహనాలు హిందూపురం మున్సిపాలిటీకి వచ్చాయి. ఎమ్మెల్యే బాలకృష్ణ కార్యదర్శి డాక్టర్ సురేంద్ర పచ్చ జెండా ఊపి లాంఛనంగా ప్రారం భించారు. శనివారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ మల్లికా ర్జున ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే పి ఎ లు శ్రీనివాసరావు, వీరయ్య, బాలాజీ తోపాటు మున్సిపల్ మాజీ చైర్మన్ రమేష్ హాజరయ్యా రు. తొలుత వాహనాలకు పూజలు నిర్వహించి తదుపరి కేక్ కట్ చేశారు. మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున, కాంపాక్ట్ వాహనం ప్రతినిధి వాహనం పనితీరును వివరించారు. పూర్తిగా ఆటోమేషన్ ద్వారా చెత్తను సేకరించడం అన్లోడ్ చేయడం జరుగుతుందని వివరించారు. ఆటోలు, ట్రాక్టర్లలో సేకరించిన చెత్తను కంపోస్ట్ యార్డ్ కు వెళ్లి పలుమార్లు అన్లోడ్ చేసే ఖర్చు తగ్గుతుందని చెప్పారు. వివిధ వార్డులలో ఆటోలు, ట్రాక్టర్లలో సేకరించిన చెత్తను ఈ కాంపాక్ట్ వాహనంలో వేస్తారు. ఒకేసారి 12 టన్నుల చెత్తను ఈ లారీలో తీసుకెళ్లే సామర్థం కలిగి ఉంది. దాదాపు పది కిలోమీటర్ల దూరంలో ఉన్న కంపోస్ట్ మున్సిపల్ యార్డ్ కు ఈ వాహనం ద్వారా చెత్తను తరలించి అన్లోడ్ చేస్తారు. అనంతరం పట్టణంలో వివిధ ముఖ్యమైన ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన 28 సీసీ కెమెరాలు ద్వారా చెత్త సేకరణ పర్యవేక్షణ కమిషనర్ వివరించారు. కార్యక్రమంలో మున్సిపల్ మాజీ కౌన్సిలర్ రాఘవేంద్ర, డైరెక్టర్లు చంద్రమోహన్ డైరెక్టర్ చంద్రమోహన్, తెలుగు యువత నియోజకవర్గం ఉపాధ్యక్షులు సితార పవన్ కుమార్, సానిటరీ ఇన్స్పెక్టర్ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# సమన్వయంతో రోడ్ల విస్తరణ చేద్దాం

## మున్సిపల్, ఆర్ అండ్ బి శాఖల సమావేశం

హిందూపురం టౌన్ ఏప్రిల్ 18 ప్రభాతవార్త

హిందూపురం పట్టణంలో వివిధ రోడ్ల అభివృద్ధికి మున్సిపల్ ఆర్ అండ్‌బిశాఖల అధికారులు సమన్వయంతోకలిసి పనిచేయాలని నిర్ణయించారు. శనివారం ఉదయం మున్సిపల్ కార్యాలయంలోని కమిషనర్ మల్లికార్జున చాంబర్లో జరిగిన సమావేశానికి ఎమ్మెల్యే బాలకృష్ణ కార్యదర్శి డాక్టర్ సురేంద్ర, ఎమ్మెల్యే పిఏలు శ్రీనివాసరావు, వీరయ్య, బాలాజీ హాజరయ్యారు. చిన్న మార్కెట్ సర్కిల్ నుంచి వాల్మీకి విగ్రహం వరకు సుమారు 400 మీటర్ల పొడవు 80 అడుగులు రోడ్డు విస్తరణ చేసేందుకు చర్చించారు. అదేవిధంగా గురునాథ్ థియేటర్ నుంచి పట్టుకున్న మార్కెట్ వైపు వచ్చే రహదారిలో కల్వర్టును విస్తరించాలని మాట్లాడారు. పట్టుగూళ్ల మార్కెట్ సమీపంలో పాత రిలయన్స్ పెట్రోల్ బంక్ మలుపులో రోడ్డుకు ఎన్నిసార్లు రిపేరు చేసినప్పటికీ వర్షపు నీరు నిలువ ఉంటూ రోడ్డు దెబ్బతింటున్నందున ఈ ప్రదేశంలో సిమెంట్ రోడ్డు వేయాలని నిర్ణయించారు. రైల్వే రోడ్డులో కల్వర్టు నిర్మించాలని, దండు రోడ్డు ను 100 అడుగుల విస్తరణ కోసం కావాల్సిన ప్రతిపాదనలు తయారు చేయాలని ఆర్ అండ్ బి శాఖకు సూచించారు.

# అప్రమత్తత సమయస్ఫూర్తితో ప్రాణ, ఆస్తి నష్టాల నివారణ

## - అవగాహన కార్యక్రమంలో అగ్నిమాపకశాఖ అధికారి ఎ.భీమలింగయ్య



ఇండేన్ గ్యాస్ గోదామువద్ద అగ్నిప్రమాదాలపై సిబ్బందికు అవగాహన కల్పిస్తున్న అగ్నిమాపకశాఖ అధికారి ఏ.భీమలింగయ్య, సిబ్బంది

ఉరవకొండ, ఏప్రిల్ 18 ప్రభాతవార్త



జెడ్పీ బాలికోన్నత పాఠశాలలో విద్యార్థినులకు అవగాహన కల్పిస్తున్న దృశ్యం

అగ్నిప్రమాదాలు జరుగకుండా అప్రమత్తంగా వ్యవహరించడంతో పాటు జరిగినపుడు సమయస్ఫూర్తి ప్రదర్శించడం ద్వారా ప్రాణ, ఆస్తి నష్టాలను నివారించవచ్చని అగ్నిమాపకశాఖ అధికారి ఎ.భీమలింగయ్య అన్నారు. అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా శనివారం పట్టణంలోని ఇండేన్ గ్యాస్ గోదాముతో పాటు జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో విద్యార్థులకు అగ్నిప్రమాదాలపై అవగాహన కల్పిం చారు. తొలుత గ్యాస్ గోదాము వద్ద నిర్వహించిన అవగాహన కార్య క్రమంలో అగ్ని మాపకశాఖ అధి కారి ఎ.భీమలిం గయ్య మాట్లాడుతూ గోదాములో కింది భాగాన రబ్బర్ కార్పెట్ కచ్చితంగా ఉండాలని, గోదాముకు వెంటిలేషన్ బాగా ఉండాలని, మంటలను ఆర్పే పరికరాలు ఉంచుకోవాలన్నారు. అనంతరం జెడ్పీ బాలికోన్నత పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో మాట్లాడుతూ అగ్నిప్రమాదాలు జరిగినపుడే ప్రమాదంలో చిక్కుకున్న వారిని ఎలా రక్షించాలని, మంటలను ఎలా అదుపు చేయాలన్న విషయమై ప్రయోగాత్మకంగా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఇండేన్ గ్యాస్ గోదాము సిబ్బంది, బాలికోన్నత పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

03ATP17_03ATP17.qxd 18-04-2026 PM 10:21 Page 1



## నేషనల్ పార్కులో నీటి వనరులు మెరుగు పరిచేలా చర్యలు

- స్వర్ణాంధ్ర, స్వచ్ఛాంధ్ర జలధారజలహారతి కార్యక్రమంలో ఎమ్మెల్యే.



జలధార,జల హారతి సందర్భంగా ప్రతిజ్ఞ చేస్తున్న ఎమ్మెల్యే, అధికారులు, నాయకులు

**అనంతపురం రూరల్, ఏప్రిల్ 18 ప్రభాతవార్త**

అనంతపురం నేషనల్ పార్క్‌లో నీటివనరులు మెరుగుపరిచే విధంగా పనులు చేపడుతున్నట్లు అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు. స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా ఆయన ఇవాళ అనంతపురం నేషనల్,పార్క్,లోపర్యటించారు. ఈ వారం జలధార జల హారతి పేరుతో కార్యక్రమాన్ని ఎంపీడీఓ దివాకర్,డిప్యూటీ ఎంపీడీఓ వెంకట నాయుడు, ఏపీఓతో పాటు ఇతర అధికారులు, టిడిపి నాయకులతో కలిసి నిర్వహించారు. ముందుగా చెక్ డ్యామ్ వద్ద గంగపూజ నిర్వహించారు. ఆ తర్వాత నేషనల్ పార్క్, మొత్తం ఆయన పరిశీలించారు. చెక్ డ్యాం పటిష్టత ఎలా ఉందన్నది ఆరా తీశారు. చెక్ డ్యామ్ లీకేజీలు, కట్టపై కంపచెట్లు పెరిగిన అంశాన్ని గుర్తించి వెంటనే వీటన్నింటిని తొలగించాలని ఆదేశించారు. వర్షపు నీటిని ఎక్కడెక్కడ నిలువు చేయొచ్చు, బోర్లు రీఛార్జ్ అయ్యే విధంగా ఎలాంటి చర్యలు చేపట్ట వచ్చన్నది ప్రణాళికలు సిద్ధం చేయాలని ఎమ్మెల్యే సూచించారు. ప్రజలు, నాయకులు, అధికారులతో ఎమ్మెల్యే దగ్గుపాటి స్వచ్ఛంధ్ర ప్రతిజ్ఞను చేయించారు. అనంతరం నేషనల్ పార్క్ లో పనిచేసే కార్మికులు, సిబ్బందితో కలిసి ఆయన అల్పాహారం తిన్నారు. కుటుంబ పరిస్థితులు, యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. పిల్లలు చదువుల గురించి ఆరా తీస్తూవారిని బాగా చదివించాలని సూచించారు. గతంలో కూడా ఎమ్మెల్యే పార్కుకు వచ్చినసమయంలో తమతో అల్పాహారం విందు చేశారని.. గతంలో ఏఎమ్మెల్యే కూడా ఇలా చేయలేదని వారు సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ నేషనల్ పార్కులో చెక్ డాం లీకేజీలు గత కొన్నేళ్లుగా ఉన్నాయని.వీటిని ఎవరు పట్టించుకోలేదన్నారు. జలధార కార్యక్రమంలో భాగంగా వీటినిమరమ్మతులు చేస్తామన్నారు. అలాగే కట్టను పటిష్టం చేసేందుకు కూడా చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. పార్కులో బోర్లు రీఛార్జ్ కోసం ఇంకుడు గుంతలు తవ్విస్తున్నట్లు చెప్పారు. వీటన్నింటికీ సంబంధించిన పనులు త్వరలోనే ప్రారంభిస్తామని చెప్పారు. గతంలో రూ.2.60 కోట్లతో సీసీ రోడ్డు నిర్మాణానికి భూమి పూజ చేశామన్నారు. ఇది కలెక్టర్ ఆధ్వర్యంలో జరిగినప్పటికీ కొందరు వ్యకులు ఇక్కడ పర్యావరణం దెబ్బతింటుందని ఫిర్యాదు చేశారన్నారు. వారికి నేషనల్ పార్కును అభివృద్ధి చేయడం ఇష్టం లేనట్టు ఉందని ఎమ్మెల్యే వ్యాఖ్యానించారు త్వరలోనే ఈ పనులు ఎలా చేపట్టాలన్నది అధికారులతో కలిసి నిర్ణయిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ అభివృద్ధి అధికారిరాఘవేంద్ర, టిడిపినాయకులు, కార్యకర్తలు, సచివాలయ సిబ్బంది, పంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.

## జనసేనతో మహిళా అభివృద్ధి

- జనసేన జిల్లా అధ్యక్షులు, అహుడ చైర్మన్ టిసి వరుణ్



పార్టీ కండువా కప్పిమహిళలను ఆహ్వానిస్తున్న దృశ్యం

**అనంతపురం వైద్యం, ఏప్రిల్ 18, ప్రభాతవార్త**

ఆకాశంలో సగభాగమైన మహిళల అభ్యుదయం.. అభ్యున్నతి జనసేన రాష్ట్ర అధ్యక్షులు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తోనే సాధ్యం అవుతుందని జనసేన జిల్లా అధ్యక్షులు, అహుడా చైర్మన్ టీసీ వరుణ్ అన్నారు. గుంతకల్లు నియోజకవర్గం ఇంచార్జ్ వాసగిరి మణికంఠ ఆధ్వర్యంలో ఎం. రాజేశ్వరి సారథ్యంలో పలువురు మహిళలు, ఇతరులు జనసేన పార్టీలో చేరారు. పవన్ కళ్యాణ్ ఆశయాలకు ఆకర్షితులై పార్టీలోకి చేరిన వారికి శనివారం అనంతపురం సప్తగిరి సర్కిల్ పార్టీ కార్యాలయంలో జనసేన జిల్లా అధ్యక్షులు, అహుడా చైర్మన్ టి.సి.వరుణ్, జనసేన నగర అధ్యక్షులు పొదిలి బాబురావు, గుంతకల్లు నియోజకవర్గం ఇన్చార్జ్ వాసగిరి మణికంఠ, స్టేట్ డైరెక్టర్ కుమ్మర నాగేంద్ర, పార్టీ కండువాలు వేసి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు టిసి వరుణ్ మాట్లాడుతూ జనసేన పార్టీలో మహిళలకు, క్రమశిక్షణ కలిగిన కార్యకర్తలకు సముచిత స్థానం ఉంటుందన్నారు. క్షేత్రస్థాయిలో అధినేత పవన్ కళ్యాణ్ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లి జనసేన పార్టీని మరింత బలోపేతం చేయాలన్నారు. కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో వివిధ కార్పొరేషన్ల స్టేట్ డైరెక్టర్లు హుస్సేన్, ఆవుకు విజయకుమార్, జిల్లా సహాయ కార్యదర్శి జయమ్మ, నగర ప్రధాన కార్యదర్శిలు మేదర వెంకటేష్, రోళ్ళ భాస్కర్, నగర కార్యదర్శి సంపత్, వీరమహిళలు అనసూయ, శరణ్య, మంజుల, మహాలక్ష్మి, కార్యక్రమాల కమిటీ సభ్యులు సంతోష్, నాయకులు సుంకర ప్రసాద్, ఫిదాయత్, నరేష్ నాయక్, ఉదయ్, శిక్షావలి, పూల విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## భూయజమానుల సంతృప్తే ధ్యేయంగా భూముల రీసర్వే : తహసిల్దార్ శేషారెడ్డి



గ్రామసభలో మాట్లాడుతున్న తహసిల్దార్ శేషారెడ్డి

**శింగనమల ఏప్రిల్ 18 ప్రభాతవార్త**

భూయజమానుల సంతృప్తే ధ్యేయంగా భూముల రీసర్వే విధానాన్ని సమూలంగా మార్చివేసి నూతన విధానంలో భూ సర్వే చేపట్టడం జరుగుతొందని తహసిల్దార్ శేషారెడ్డి పేర్కొన్నారు. శనివారం మండల పరిధిలోని కల్లుమడి గ్రామంలో నిర్వహించిన రీ సర్వే గ్రామసభలో ఆయన పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రీ సర్వే చేపడుతున్న గ్రామాలలోని యజమానులకు సర్వే జరుగు తేదీ. సమయం ముందుగానే వ్యక్తిగత నోటీసు ద్వారానే కాకుండా ఎస్ఎంఎస్. ఫోన్ కాల్స్. లేదా వాట్సాప్ ద్వారా సందేశం ఇవ్వబడుతుందని తెలిపారు. భూ యజమానులు ముందస్తు సమాచారం మేరకు నిర్వహించే ర్యాలీ. గ్రామ సభకు హాజరు కావాలన్నారు. రీ సర్వే చేయడం వలన ప్రతి భూ యజమానికి రాజముద్రతో పట్టాదారు పాస్ పుస్తకం ఇవ్వడం జరుగుతుందన్నారు. ఖచ్చితమైన కొలతలు. స్పష్టమైన విస్తీర్ణంతో నూతన భూరికార్డులు తయారవుతాయన్నారు. ఈ కార్యక్రమంలో రీ సర్వే డిప్యూటీ తాసిల్దార్ నారాయణస్వామి. గ్రామ సర్వేయర్. వీఆర్ఓ భూయజమానులు పాల్గొన్నారు.

## నేడు కామారుపల్లి మాజీ సర్పంచ్‌కు సన్మాన సభ

**అనంతపురం రూరల్, ఏప్రిల్ 18 ప్రభాతవార్త**

అనంతపురం రూరల్, కామారుపల్లి గ్రామసర్పంచ్‌గా ఐదు సంవత్సరాల పాటు ఉండి గ్రామ ప్రజలకు ఎటువంటి సమస్యలు వచ్చిన తక్షణమే వాటి పరిష్కారానికి అటు ఎమ్మెల్యేకు, ఇటు అధికారులకు తెలియజేసి ఆ సమస్యల పరిష్కారానికి నిత్యం కృషి చేసి గ్రామాన్ని అభివృద్ధి బాటలో నడిపించిన మాజీ సర్పంచ్ మూలి లక్ష్మీ కళ లోకనాథ్ రెడ్డికి గ్రామ ప్రజలు, వైసీపీ నాయకులు, కార్యకర్తలు సన్మాన సభను ఆదివారం ఏర్పాటు చేశారు. ఈ సన్మాన సభ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డిని ఆహ్వానించడం జరిగిందని గ్రామ ప్రజలు, నాయకులు తెలిపారు.

## పేదరికం రూపుమాపేందుకు ఆర్థికంగా స్థిరపడిన ప్రతి ఒక్కరు కృషి చేయాలి

- ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ

**శింగనమల ఏప్రిల్ 18 ప్రభాతవార్త**

ఈనెల20వ తేదీ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జన్మదినాన్ని పురస్కరించుకుని ముందస్తుగా జిల్లా కేంద్రంలో రవికాంత్ రమణ నిర్వహిస్తున్న మీనాక్షమ్మ సమ్మిళిత వికాస కేంద్రంనందు అనాధలకు,దివ్యాంగురాల్లకు శానిటరీ పాడ్స్, ప్లేటు, మగ్గులు,నీటి బాటిల్స్, పుస్తకాలు ఇతర వస్తువులను తమ్ముడు బండారు సాయి పవన్ తో కలిసి శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ పంపిణీ చేశారు.అనంతరం పిల్లలకు భోజనం వడ్డించి, తానుపిల్లలతో కలిసి భోజనం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు జన్మదినాన్ని పురస్కరించుకుని, ముందస్తుగా సేవా కార్యక్రమాల్లో భాగంగా అనాధలకు,దివ్యాంగురాల్లకు సేవలు అందిస్తున్న సంస్థ ఛైర్మన్ శ్రీ రవికాంత్ రమణ వారి ధర్మపత్నీ పేరు మీద నడుపుతు, ఎనలేని విధంగా అనాధలకు,అంధులకు, మానసిక దివ్యాంగులుకు చేస్తున్న సేవలు చాలా సంతోషంగా ఉన్నాయన్నారు. సంపాదించిన డబ్బుతో పేదలకు అండగా ఉంటూ, ఆర్థిక భరోసా ఇస్తూ, అనేక రకాల సేవలు చేస్తున్న రవికాంత్ రమణకు ధన్యవాదాలు తెలిపారు. ఇలాసేవాస్ఫూర్తితో ముందుకు వచ్చి, ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రారంభించిన పి4 కార్యక్రమం ద్వారా వ్యవస్థలో ఉన్న పేదరికాన్ని రూపుమాపేందుకు ఆర్థికంగా స్థిరపడిన అందరూ కృషి చేయాలన్నారు.

## రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శిగా దేవళ్ళ మురళి

- వడ్డెర సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సత్కారం



దేవళ్ల మురళీని సత్కరిస్తున్న దృశ్యం

**అనంతపురం కల్చరల్, ఏప్రిల్ 18 ప్రభాతవార్త**

తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శిగా దేవళ్ల మురళి ఎంపికయ్యారు. ఈ సందర్భంగా శనివారం నగరంలోని ప్రెస్‌క్లబ్‌లో జిల్లా వడ్డెర సంఘం అధ్యక్షులు కుంచపు వడ్డే వెంకటేశులు ఆధ్వర్యంలో ఘనంగా సత్కారం చేశారు. అనంతరం కేక్ కట్ చేసి స్వీట్లు పంచిపెట్టారు. ఈ సందర్భంగా కుంచపు వడ్డే వెంకటేశులు మాట్లాడుతూ.. తెలుగుదేశం పార్టీ అంటే బీసీల పార్టీ అని, బీసీలను గుర్తించి సామాన్యులను కూడా నాయకులుగా తీర్చిదిద్దిన పార్టీ తెలుగుదేశం పార్టీ అని తెలియజేశారు. దేవళ్ళ మురళి మాట్లాడుతూ వడ్డెర్లు అంటే తెలుగుదేశం పార్టీ.. తెలుగుదేశం పార్టీ అంటే వడ్డెర్లు అనే విధంగా గతం నుంచి టిడిపిలో వడ్డెర్లు ఉన్నారని, ఇందులో భాగంగా వడ్డెరలను గుర్తించి గతంలో తనకు వడ్డెర కార్పొరేషన్ చైర్మన్‌గా ఇచ్చి వడ్డర్లను ఆదుకున్న ఘనత కూడా టిడిపికే చెందిందన్నారు. రాష్ట్ర కార్యదర్శి నుంచి రాష్ట్ర కార్య నిర్వహణ కార్యదర్శిగా ఎన్నుకున్నందుకు అధినేత నారా చంద్రబాబునాయుడు, యువ గళం రథసారథి నారా లోకేష్‌కు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వడ్డే సంఘం బోర్ వెల్స్ అసోసియేషన్ దలవాయి కదరప్ప, రాష్ట్ర వడ్డెర కార్పొరేషన్ డైరెక్టర్ వలిపి శ్రీనివాసులు, పెనుగొండ మార్కెట్ యార్డ్ చైర్మన్ పల్లపురాజు, వడ్డెర సంఘం సెక్రెటరీ గుటూరు ఎల్లప్ప, నగర అధ్యక్షుడు దేరంగుల మల్లికార్జున, ఉద్యోగ సంఘాల అధ్యక్షుడు లోక్‌నాథ్, సింగనమల వడ్డెర సంఘం అధ్యక్షుడు పీట్ల రవీంద్ర, అనంతపురం రూరల్ అధ్యక్షుడు చిరంజీవి, సుధాకర్, కొత్తచెరువు పెద్దన్న, వెంకటస్వామి, కుంచపు ఆదెప్ప, వడ్డే మురళీకృష్ణ, బ్రహ్మయ్య, ఉజ్జినప్ప, రామాంజి, వడ్డే నల్లప్ప, కిష్ట, వెంకటరాముడు, బుక్కపట్నం తిరుపాలు తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగుల సంక్షేమానికి ప్రాధాన్యతని ఇస్తాం



ఏ డి సి సి బ్యాంకు చైర్మన్ ముంటిమడుగు కేశవరెడ్డితో కలిసి కేక్ కట్ చేస్తున్న బ్యాంకు ఉద్యోగులు

**అనంతపురం వైద్యం ఏప్రిల్ 18 ప్రభాతవార్త**

ఉద్యోగుల సంక్షేమానికి ప్రాధాన్యతను ఇస్తామని ఏడీసీసీ బ్యాంకు చైర్మన్ ముంటిమడుగు కేశవరెడ్డి అన్నారు చాలా కాలంగా పెండింగ్లో ఉన్న వేతన సవరణ జరిగిన సందర్భంగా పురస్కరించుకొని శనివారం బ్యాంకు ప్రధాన కార్యాలయంలో బ్యాంకు ఉద్యోగులు బ్యాంక్ చైర్మన్ సమక్షంలో కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించుకున్నారు ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ నిబద్ధతతో పనిచేసే బ్యాంక్ అభివృద్ధిలో పాలుపంచుకోవాలని సూచించారు అనంతరన ఏడీసీసీబీ ఎంప్లాయిస్ అసోసియేషన్ ప్రతినిధులు మాట్లాడుతూ చైర్మన్ కేశవరెడ్డి కేవలం బ్యాంకు అభివృద్ధిపైనే కాకుండా, బ్యాంకుకు వెన్నెముకగా నిలిచే ఉద్యోగుల సమస్యలపై కూడా ప్రత్యేక శ్రద్ధ చూపారని,ఈ వేతన సవరణ తో సిబ్బంది కుటుంబాల్లో వెలుగులు నిండాయని. ఈ సందర్భంగా ఛైర్మన్ కు మేము ఎల్లప్పుడూ కృతజ్ఞులమై ఉంటామని అని పేర్కొన్నారు.

## ఘనంగా ప్రపంచ వారసత్వ దినోత్సవం



కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న దృశ్యం

**అనంతపురం న్యూటౌన్, ఏప్రిల్ 18 ప్రభాతవార్త**

ప్రభుత్వ కళాశాల (స్వయంప్రతిపత్తి) చరిత్ర, పురావస్తు విభాగం, ఇంటాక్ సహకారంతో శనివారం కళాశాల ప్రాంగణంలో ప్రపంచ వారసత్వ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఇంటాక్ అనంతపురము శాఖ కన్వీనర్ ఆర్.రామకుమార్, చరిత్ర విభాగ ఉపాధ్యాయులు డా.బి.నాగభూషణ, పురావస్తు విభాగాధిపతి డా.కరణం సుధాకర్ ముఖ్య అతిథులుగా హాజరై ప్రసంగించారు. భారతదేశంలోని విభిన్న వారసత్వ సంపద, ప్రాచీన కట్టడాలు, సంప్రదాయాలు, సహజ వనరుల గురించి వివరించి, వాటిని భావితరాల కోసం కాపాడాల్సిన సామూహిక బాధ్యతను ప్రాముఖ్యంగా వివరించారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో చారిత్రక స్మారక చిహ్నాలు, సంప్రదాయాలు, సహజ వారసత్వాన్ని కాపాడాల్సిన అవసరంపై అవగాహన పెరిగింది. దేశ వారసత్వాన్ని రక్షించడంలో తమ పాత్రను గుర్తించి, బాధ్యతాయుత పౌరులుగా ముందుకు రావాలని వారికి ప్రోత్సాహం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఇంటాక్ జీవితకాల సభ్యులు కె.శ్రీనివాస రెడ్డి, డా.జుతూరి షరీఫ్, షేక్ రియాజుద్దీన్ అహ్మద్, సాదుశేఖర్, దాదాసాహెబ్ పాల్గొన్నారు. అధ్యాపకులు డా.సుగప్ప, విష్ణుప్రియ, డా.బృంద కూడా హాజరై కార్యక్రమానికి మద్దతు అందించారు. పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొని ఆసక్తిగా చర్చల్లో పాల్గొన్నారు.

## నీటి భద్రతను బలోపేతం చేయటమే జలధార జలహారతి ముఖ్య ఉద్దేశ్యం

- స్వర్ణాంధ్ర సచ్ఛాంధ్ర కార్యక్రమంలో ఎంపీడీఓ తేజోష్ణ



పెన్నానది పరివాహక ప్రాంతంలో చెత్తాచెదారాన్ని తొలగిస్తున్న దృశ్యం.

**పామిడి, ఏప్రిల్ 18 ప్రభాతవార్త**

నీటి భద్రతను బలోపేతం చేయటం, భూగర్బ జలాలను పెంపొందించటం కోసం జలధార జలహారతి కార్యక్రమం ముఖ్యఉద్దేశ్యం అని ఎంపీడీఓ తేజోష్ణ పేర్కొన్నారు. సర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో బాగంగా శనివారం మేజర్ పంచాయతీ కార్యాలయం నుండి అంబేద్కర్ సర్కిల్ వరకూ ర్యాలీ చేపట్టి జలధార జలహారతి థీమ్ కింద నీటి సంరక్షణ సుస్థిర అనంతకు మార్గం అంశంపై అవగాహణ కల్పించారు. ఈసందర్భంగా ఎంపీడీఓ తేజోష్ణ మాట్లాడుతూ భూగర్బ జలాలను పెంపొందించటంలో జలధార జలహారతి కార్యక్రమం కీలకం అన్నారు. సాంకేతిక సహకారాన్ని సమర్దవంతంగా వినియోగిస్తూ వివిధ శాఖల సమన్వయంతో ప్రభుత్వ లక్ష్యాన్ని సాధించటానికి కృషి చేస్తామని తెలిపారు. అనంతరం పెన్నానది పరివాహక ప్రాంతంలో చెత్తాచెదారాన్ని తొలగించి నీటి సంరక్షణ నీటి వినియోగంపై ప్రజలకు వివరించారు. ఈకార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీఓ అశ్వర్థమనాయుడు, పి.కొత్తపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం చైర్మెన్ బొల్లు శ్రీనివాసరెడ్డి, గుత్తి మార్కెట్‌యార్డ్ మాజీ చైర్మెన్ కత్రిమల ప్రభాకర్‌చౌదరీ, టిడిపి పట్టణ కన్వీనర్ బొమ్మా మోహన్‌కృష్ణ, మైనార్టీ నాయకులు హుసేన్‌ఫీర, మేజర్ పంచాయతీ, సచివాలయాల ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## వేసవికాలం దాహార్తిని తీర్చడం మహాపుణ్యకార్యం

- ఎంపిడిఓ తేజోష్ణ వెల్లడి
- వాటర్‌కూలర్‌ను వితరణ చేసిన టిడిపి నేత ప్రభాకరచౌదరీ



వాటర్ కూలర్ ను ప్రారంభిస్తున్న ఎంపిడిఓ తేజోష్ణ.

**పామిడి, ఏప్రిల్ 18, ప్రభాతవార్త**

వేసవికాలం దాహార్తిని తీర్చడం మహాపుణ్యకార్యం అని ఎంపిడిఓ తేజోష్ణ పేర్కొన్నారు. గుత్తి మార్కెటుయార్డు మాజీ చైర్మెన్ టిడిపి నేత ప్రభాకరచౌదరీ శనివారం మేజర్ పంచాయతీ కార్యాలయానికి వాటర్ కూలర్ ను వితరణ చేశారు. వాటర్ కూలర్ ను ప్రారంభించిన ఎంపిడిఓ తేజోష్ణ మాట్లాడుతూ ప్రజాప్రయోజనాల కోసం ప్రతిఒక్కరూ సేవా కార్యక్రమాలను చేపట్టాలని సూచించారు. కార్యాలయ ఉద్యోగులు సందర్శకుల దాహార్తిని తీర్చేందుకు టిడిపి నేత ప్రభాకరచౌదరీ కార్యాలయానికి వాటర్ కూలర్ ను వితరణ చేయటం శుభపరిణామం అన్నారు. వస్త్రవ్యాపార రంగంలో రెండవ ముంబాయిగా ప్రసిద్ధిగాంచిన పామిడికి అనేకమంది వివిధ ప్రాంతాల నుండి వస్త్రాల కొనుగోలు కోసం రాకపోకలు కొనసాగిస్తూ భానుడి తాపానికి తాళలేక త్రాగునీటి కోసం అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని సామాజిక దృక్పథం కలిగిన అభ్యుదయవాదులు చలివేంద్రాలను ఏర్పాటు చేయాల్సిన అవసరం ఎంతైనావుందన్నారు. ఈకార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీఓ అశ్వర్థమనాయుడు, టిడిపి పట్టణ కన్వీనర్ బొమ్మా మోహనకృష్ణ, మైనార్టీ నాయకులు హుసేన్ పీర, జూనియర్ అసిస్టెంట్లు ఖజామొయినుద్దీన్, రవి, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## దిశ కార్యక్రమాన్ని ప్రారంభించిన గోద్రెజ్ అగ్రోవెట్

- పరిశ్రమలకు అవసరమైన మహిళల ప్రతిభకు ఊతం

**అనంతపురం కల్చరల్, ఏప్రిల్ 18 ప్రభాతవార్త**

పరిశోధన, అభివృద్ధిపై దృష్టి సారించిన ప్రముఖ ఆహార, వ్యవసాయ వ్యాపార సంస్థ అయిన గోద్రెజ్ అగ్రోవెట్ లిమిటెడ్ ఇవాళ తన మూడో ఎడిషన్ ఉమెన్ ఇన్ అగ్రికల్చర్ సమ్మిట్ వేదికగా దిశ అనే మహిళా కెరీర్ యాక్సిలరేటర్ ప్రోగ్రామ్‌ను ప్రారంభించినట్లు గోద్రెజ్ అగ్రోవెట్ ఎండీ, సీఈఓ సునీల్ కటారియా తెలిపారు. అందరినీ కలుపుకునిపోయేలా, భవిష్యత్తు అవసరాలకు తగినట్టుగా వ్యవసాయ రంగంలో నైపుణ్యం కలిగిన వారిని తయారు చేయాలనే కంపెనీ నిబద్ధతను ఈ కార్యక్రమం మరింత బలోపేతం చేస్తుందని వెల్లడించారు. 1ఎం 1బి ఫౌండేషన్, ఇక్కా లెర్నింగ్ ఫౌండేషన్ భాగస్వామ్యంతో అమలు అవుతున్న ఈ కార్యక్రమం ద్వారా ఇప్పటికే ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక వ్యాప్తంగా 276 మందికి పైగా మహిళా విద్యార్థినులు శిక్షణ పొందారన్నారు. గోద్రెజ్ అగ్రోవెట్ వ్యవసాయ రంగంలో లక్ష మంది మహిళలను ప్రోత్సహించాలనే పెద్ద లక్ష్యంతో ముందుకు సాగుతోందని, అందులో భాగంగానే ఇప్పుడు ఈ దిశ కార్యక్రమాన్ని ప్రారంభించిందన్నారు. ఇప్పటివరకు ఈ సంస్థ నైపుణ్య శిక్షణ, స్కాలర్‌షిప్‌లు, కెరీర్ ప్రారంభ దశలో ఇచ్చే ప్రోత్సాహం మరియు నాయకత్వ శిక్షణ వంటి వివిధ కార్యక్రమాల ద్వారా సుమారు 63.3 వేల మందికి పైగా మహిళలకు చేరువ కావడం శుభ పరిణామం అని పేర్కొన్నారు.


## విధులకు హాజరైన డీడీ కుష్బూ కొఠారి

**అనంతపురం న్యూటౌన్, ఏప్రిల్ 18 ప్రభాతవార్త**

ఎస్సీ,బీసీ వెల్ఫేర్ డీడీ కుష్బూ కొఠారి ఈనెల 9వ తేదీ నుండి 17వ తేదీ వరకు వ్యక్తిగత కారణాలపై సెలవు పై వెళ్లిన విషయం తెలిసిందే. అప్పుడు ఎస్సీ వెల్ఫేర్ ఇన్చార్జి డీడీ బాధ్యతలు జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి శ్రీనివాసరావు కు, బీసీ వెల్ఫేర్ ఇన్చార్జి డీడీ బాధ్యతలు జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ రామ సుబ్బారెడ్డి కు అప్పగించారు. డీడీ సెలవులు ముగియడంతో శుక్రవారం విధులకు హాజరయ్యారు. తాజాగా బీసీ హాస్టల్ విద్యార్థిని ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన విషయం అందరికీ తెలిసిందే. ఆ విద్యార్థినికి డాక్టర్లు గత నాలుగు రోజులుగా మెరుగైన వైద్య సేవలు అందించారు. గుండెకి సంబంధించిన వైద్య పరీక్షలు, బ్రెయిన్ కు సంబంధించి ఎంఆర్ స్కానింగ్ కూడా తీయడం జరిగింది. వీటిలో రిపోర్టు అంతా పాజిటివ్ గా వచ్చింది. దీంతో ఆ విద్యార్థినిని శనివారం మధ్యాహ్నం మూడు గంటలకు డాక్టర్లు జనరల్ వార్డుకు మార్చారు. మరొకసారి ఈసీజీ తీసి తర్వాత డిశ్చార్జ్ చేస్తామని డాక్టర్లు చెప్పినారు. అయితే ఆ విద్యార్థినిని ఆసుపత్రికి వెళ్లి పరామర్శించారా? అని విధులకు హాజరైన డీడీ ను వార్త రిపోర్టర్ అడగగా.. ఆ విద్యార్థిని రికవరీ అయ్యారని చెప్పినారని, అయితే తాను ఆసుపత్రికి వెళ్లి పరామర్శించలేదని తెలిపారు.

## ఇంటర్ ఫస్టియర్ ఫలితాలలో మెరిసిన రైతుబిడ్డ లహరి

**అనంతపురం రూరల్, ఏప్రిల్ 18 ప్రభాతవార్త**



తలారి లహరి

ఇటీవల విడుదలైన ఇంటర్ ఫస్టియర్ ఫలితాలలో నారాయణ విద్యాసంస్థల్లో చదువుతున్న అనంతపురం రూరల్ మండలం ఆలమూరు గ్రామానికి చెందిన రైతు చెన్న రాయుడు, కుశల కుమార్తె తలారి లహరి 500 మార్కులకుగాను 424 మార్కులు మార్కులు సాధించడంతో ఇటు తల్లిదండ్రులు అటు బంధువులు సంతోషపడ్డారు. లహరి ఇంగ్లీషులో 84 మార్కులు, సాంస్క్రిట్ లో 90 మార్కులు, మ్యాథమెటిక్స్ లో 88 మార్కులు, కెమిస్ట్రీలో 77 మార్కులు, ఫిజిక్స్ లో 85 మార్కులు సాధించింది.

## టెక్నికల్‌గ్రేడ్ వాడే ఇండస్ట్రీని జె డి ఏ ఆకస్మిక తనిఖీ



తనిఖీ నిర్వహిస్తున్న అధికారులు.

**అనంతపురం రూరల్, ఏప్రిల్ 18 ప్రభాతవార్త**

జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్ ఆదేశాలమేరకు జిల్లా వ్యవసాయ అధికారి ఎం. రవి జిల్లా వ్యాప్తంగా యూరియా టెక్నికల్ గ్రేడ్ వాడే ఇండస్ట్రీస్ తనిఖీ నిర్వహణలో భాగంగా మండలం పరిధిలోని ఎంఎస్ఎం ఈ పార్క్‌లో ఉన్న ఎంఎస్ పెయింట్స్‌ను శనివారం ఇంచార్జ్ ఏడిఏ వెంకటకుమార్‌తో కలసి తనిఖీ చేశారు. ఆయన మాట్లాడుతూ ఇండస్ట్రీస్ ఎవరైతే యూరియా టెక్నికల్ గ్రేడ్ వాడుతున్నారో ఖచ్చితంగా టెక్నికల్ గ్రేడ్ నే వాడాలి అంతేగాని వ్యవసాయ కోసం రైతులకు ఇచ్చే యూరియా ను ఎవరైనా వాడినట్టు బయట పడితే వారి ట్రేడ్ లైసెన్స్ రద్దు చేయడం తో పాటు చట్టరీత్యా చర్యలుతీసుకోవడం జరుగుతుం దన్నారు. ఈకార్యక్రమంలో అనంతపురం డివిజన్ ఏ డి ఏ వెంకట కుమార్, ఏ ఓ రాకేష్ టెక్నికల్ కృష్ణచైతన్య మండల వ్యవసాయఅధికారి, ఏఈఓ రంజిత పాల్గొన్నారు.

## గ్రామాల్లో నీటి నిల్వలు పెంచి,జలధారలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలి

స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర, జలధార జలహారతి డి యల్ పి ఓ, పంచాయతీ అభివృద్ధి అధికారి.



జల ధార, జలహారతి లో భాగంగా ప్రతిజ్ఞ చేస్తున్న దృశ్యం.

**అనంతపురం రూరల్ , ఏప్రిల్ 18 ప్రభాతవార్త**

అనంతపురం రూరల్ మండల కేంద్రంలోని గ్రామాలలో నీటి నిలువలను పెంచి, జలధార, జల హారతిలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని డియల్ పీఓ విజయ్‌కుమార్, పంచాయతీ అభివృద్ధి అధికారి సర్దార్ వలి పేర్కొన్నారు. మండలంలో ప్రతినెల మూడవ శనివారం నిర్వహించే స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంను రాచనపల్లి పంచాయతీ సిండికేట్ నగర్ లో పంచాయతీ అభివృద్ధి అధికారి, సచివాలయ సిబ్బందితో నిర్వహించగా ఈ కార్యక్రమానికి డి యల్ పి ఓ విజయ్ కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ మనకు తాగడానికి మరియు సాగుకు నీరు అత్యంత ముఖ్యమన్నారు. గ్రామాల్లో నీటి నిల్వలు పెంచాలన్నారు. జలధారలో ప్రతిఒక్కరూభాగస్వామ్యం కావాలన్నారు. ముఖ్యమంత్రి ఆదేశం ప్రకారం, మన గ్రామంలో కురిసిన ప్రతి వర్షపు చుక్కను గ్రామంలోనే భూమిలోకి ఇంకేలా చూడాలన్నారు. నీటిని నిల్వ చేసేందుకు ట్యాంకులు, కుంటలు మరియు కాలువలనుశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. స్వర్ణ ఆంధ్ర లక్ష్యంగా జలధార జలహారతి ఉన్న వనరులను అన్నింటినీ, వర్షపు నీటిని ఒడిసి పట్టేందుకు అన్ని గ్రామాల్లో పనులు గుర్తిస్తున్నామన్నారు. కుంటలు, చెరువుల్లో కంపలు, పూడిక తొలగించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతోందని, సప్లయ్ చానల్స్ శుభ్రం చేసి చివరగా నీటి సంరక్షణకు కట్టుబడి ఉంటానని స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞను అందరి చేత చేయించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, అధికారులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎస్‌వీ డిగ్రీ, పీజీ కళాశాలలో హానర్ ల్యాబ్ లిమిటెడ్ ప్లేస్‌మెంట్ డ్రైవ్




ప్లేస్‌మెంట్ డ్రైవ్‌కు ఎంపికైన విద్యార్థులు

**అనంతపురం న్యూటౌన్, ఏప్రిల్ 18 ప్రభాతవార్త**

స్థానిక ఎస్‌వీ డిగ్రీ, పీజీ కళాశాలలో హైదరాబాద్‌కు చెందిన ప్రముఖ ఔషధ సంస్థ హానర్ ల్యాబ్ లిమిటెడ్ ప్లేస్‌మెంట్ డ్రైవ్ విజయవంతంగా నిర్వహించారు. ఈ డ్రైవ్ ద్వారా ఫార్మాస్యూటికల్ రంగంలో ప్రొడక్షన్, క్వాలిటీ అష్యూరెన్స్, క్వాలిటీ కంట్రోల్ విభాగంలో 28 మంది తృతీయ సంవత్సరం విద్యార్థులు 2.7లక్షల వార్షిక వేతనంతో ఉద్యోగాలు సాధించారని కళాశాల వైస్ చైర్మన్ సి.చక్రధర రెడ్డి సభా ముఖంగా తెలిపారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ స్టేట్ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (ఎపిఎస్ఎస్‌డిసి) జిల్లా స్కిల్ డెవలప్‌మెంట్ అధికారి పి.వి.ప్రతాప్ రెడ్డి ఈ ప్లేస్‌మెంట్ డ్రైవ్ ద్వారా విద్యార్థులకు మంచి ఉపాధి అవకాశాలు లభించడం కళాశాలకు గర్వకారణమని కొనియాడారు. కళాశాల ప్రిన్సిపాల్ డా.ఎన్.ఏ.వి.ప్రసాద్ ప్రసంగిస్తూ ఎంపికైన విద్యార్థులు భవిష్యత్తులో మరింత ఉన్నత స్థానాలు అధిరోహించాలని అభినందించారు. ఈ కార్యక్రమంలో అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ ఎ.శ్రీనాథ్, ట్రైనింగ్ అండ్ ప్లేస్‌మెంట్ ఆఫీసర్ ఎస్.సాయిరామ్, కంపెనీ ప్రతినిధులు జె.శ్రీనివాస్, సునీల్ కుమార్, శ్రీనివాస్, ఎపిఎస్ఎస్‌డిసి ప్రతినిధులు పి.జి. జగన్‌యాదవ్, మహేష్, అధ్యాపకులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎపిటిఎఫ్ ఆధ్వర్యంలో కలెక్టరేట్ వద్ద ధర్నా

**అనంతపురం న్యూటౌన్, ఏప్రిల్ 18 ప్రభాతవార్త**

ఉపాధ్యాయ సమస్యల సాధన కోసం ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో శనివారం జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ ధర్నా కార్యక్రమాన్ని ఉద్దేశించి రాష్ట్ర కార్యదర్శి గౌని పాతిరెడ్డి, జిల్లా అధ్యక్షులు నరేష్ కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి మోహన్ రెడ్డిలు మాట్లాడుతూ.. ప్రభుత్వం వెంటనే పిఆర్సి కమిషన్ ఏర్పాటు చేయాలని, మధ్యంతర భృతి 30 ప్రకటించాలని, పెండింగ్లో ఉన్న నాలుగు డిఏలు విడుదల చేయాలని, సిపిఎస్ రద్దు చేయాలని 2003 డీఎస్సీ ఉపాధ్యాయులకు మెమో నెంబర్ 57 అమలు చేయాలని, పిఎస్ హెచ్ఎం పోస్టులు కేవలం సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయులతో భర్తీ చేయాలని, నెలవారి పదోన్నతులు కల్పించాలని, ఇన్‌సర్వీస్ ఉపాధ్యాయులను టెట్ నుండి మినహాయించాలని, తెలుగు మీడియాని సమాంతర మీడియంగా కొనసాగించాలని తదితర డిమాండ్లు ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర జీవోల కమిటీ మెంబర్ గురురాజ, జిల్లా గౌరవాధ్యక్షులు దేశాయ్ నాగరాజు, జిల్లా సబ్ కమిటీ సభ్యులు రామాంజనేయులు, రామకృష్ణ, సూర్యనారాయణ, సుభద్ర, శేషఫణి రాజు, ఓబన్న, రవి, రమేష్ బాబు, రాష్ట్ర కౌన్సిలర్లు పుల్లయ్య, వెంకటేశులు, శ్రీనివాసులు, శివారెడ్డి ఓబులేసు, మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు దాదాపు 300 మంది కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

## 21న షెడ్యూల్డ్ కులాలకు సంబంధించి సమీక్ష సమావేశం

**అనంతపురం న్యూటౌన్, ఏప్రిల్ 18 ప్రభాతవార్త**

షెడ్యూల్డ్ కులాలకు సంబంధించిన పలు ముఖ్యమైన అంశాలపై సమీక్ష సమావేశం ఈ నెల 21న నిర్వహించనున్నట్లు కలెక్టర్ కార్యాలయం నుంచి ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు. ఈ సమావేశానికి రాష్ట్ర షెడ్యూల్డ్ కులాల అధ్యక్షులు, కార్యదర్శి, ఐదుగురు గౌరవ సభ్యులు హాజరు కానున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా వినతులు స్వీకరించడం కూడా జరుగుతుందని తెలిపారు.

04ATP13_04ATP13.qxd 18-04-2026 PM 11:04 Page 1



## జంబుకేశ్వరాలయంలో భగలముఖి దేవి హోమం


హోమంలో పాల్గొన్న ఎమ్మెల్యే దంపతులు

**రాయదుర్గం ఏప్రిల్ 18 (ప్రభాతవార్త)**

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని, ప్రజాసేవలో నిరంతరం కొనసాగాలని ఆకాంక్షిస్తూ రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు సకుటుంబ సమేతంగా చేపట్టిన హోమాలు శనివారం కొనసాగాయి. రాయదుర్గంలోని జంబుకేశ్వర స్వామి దేవాలయంలో నిర్వహిస్తున్న భగలముఖి దేవి హోమంలో కాలవ కుటుంబ సభ్యులు భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు. ఈ ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో కూటమి పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు మరియు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొని స్వామివారి అనుగ్రహం పొంది తీర్థప్రసాదాలు స్వీకరించారు. మొత్తం 10 రోజుల పాటు సాగే ఈ విశేష హోమాలు, పూజలు రానున్న సోమవారంతో ముగియనున్నాయి. రాష్ట్ర అభివృద్ధి పథంలో దైవబలం తోడైతే ఫలితాలు మరింత మెరుగ్గా ఉంటాయనే విశ్వాసం ప్రజల్లో వ్యక్తమవుతోంది. వేద పండితుల మంత్రోచ్ఛారణల మధ్య అత్యంత క్రమశిక్షణతో జరుగుతున్న ఈ క్రతువు చంద్రబాబు నాయుడుకు ఒక ఆధ్యాత్మిక రక్షణ కవచంలా నిలుస్తుందని భక్తులు విశ్వసిస్తున్నారు. ఆ దేవదేవుడి కరుణ, ప్రజల ఆశీస్సులతో చంద్రబాబు నాయుడు మరో 15 ఏళ్ల పాటు ముఖ్యమంత్రిగా ఉండి రాష్ట్ర అభివృద్ధికి విశేష సేవలు అందిస్తారని ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు ఈ సందర్భంగా ధీమా వ్యక్తం చేశారు.

## స్వయంగా సెల్ఫ్ ఎన్యుమరేషన్ చేసుకున్న అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి

**- ప్రతిఒక్కరూ స్వీయగణన నమోదు చేసుకోవాలి - అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర్ ప్రసాద్**



**అనంతపురం, ఏప్రిల్ 18, (ప్రభాతవార్త) :**

భారతదేశ జనగణన 2027 కార్యక్రమంలో భాగంగా ఏప్రిల్ 16 నుండి 30వ తేదీ వరకు ప్రభుత్వం సూచించిన సెల్ఫ్ ఎన్యుమరేషన్ (స్వీయ గణన) కార్యక్రమంలో పాల్గొనబోతున్న ప్రజలు స్వయంగా సెల్ఫ్ ఎన్యుమరేషన్ చాలా సులభంగా చేసుకోవచ్చు. ఇందులోభాగంగా శనివారం నగరంలోని ఎమ్మెల్యే కార్యాలయంలో అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్ https://se.census.gov.in వెబ్సైట్ ద్వారా సెల్ఫ్ ఎన్యుమరేషన్ చేసుకుని తమ పేరుతో సహ సంబంధిత అంశాలను పొందుపరిచి అందరికీ స్ఫూర్తిగా నిలిచారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మాట్లాడుతూ జనగణన 2027లో భాగంగా ఏప్రిల్ 16 నుండి 30వ తేదీ వరకు స్వీయ గణన (సెల్ఫ్ ఎన్యుమరేషన్) కార్యక్రమాను ప్రభుత్వం నిర్వహించడం జరుగుతున్నది. ఇందులో తాను కూడా భాగస్వామినై స్వయంగా స్వీయ గణన (సెల్ఫ్ ఎన్యుమరేషన్) చేసుకోవడం జరిగిందన్నారు. అదేవిధంగా ప్రజలందరూ ఈ కార్యక్రమంలో భాగమై స్వీయగణన చేసుకుని ప్రభుత్వానికి ఇందులో భాగస్వామ్యం కావాలని కోరుతున్నామన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసి ప్రభుత్వం ఇచ్చిన అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. ప్రతి ఒక్కరూ స్వీయ గణన చేసుకోవడం వల్ల ప్రభుత్వం నుంచి వచ్చే బెనిఫిట్స్ చేకూరుతాయన్నారు. మొట్టమొదటిసారిగా సెన్సెస్ 2027 కార్యక్రమంలో డిజిటల్ విధానాన్ని ప్రభుత్వం ప్రవేశపెట్టగా, సెల్ఫ్ ఎన్యుమరేషన్ అతి సులభంగా https://se.census.gov.in వెబ్సైట్ లో పౌరులందరూ నమోదు చేసుకోవచ్చు.

## ప్రపంచ వ్యాప్తంగా సత్యసాయి జిల్లాకు చేనేత విభాగంలో గుర్తింపు వచ్చింది...!

**జాతీయ అవార్డు గ్రహీతను సన్మానించిన కలెక్టర్...!**


జాతీయ ఆవార్డు గ్రహీతను సన్మానిస్తున్న జిల్లాకలెక్టర్

**ధర్మవరం,ఏప్రిల్18,ప్రభాతవార్త**

ప్రపంచ వ్యాప్తంగా సత్యసాయిజిల్లాకు చేనేవిభాగంలో ఎంతో గుర్తింపు వచ్చిందని జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్ పేర్కొన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ.. చైనా దేశంలో బీజింగ్, గ్యాంగ్జూ నగరాలలో నెల రోజుల క్రితం జరిగిన వసంతమేళా 2026 కార్యక్రమంలో డిజైనర్ జుజురు నాగరాజు. ధర్మవరం నుంచి చేనేత మగ్గాన్ని తీసుకొనివెళ్లి అక్కడ చైనా దేశస్తులకు మన నాగరికతలో భాగమైన చేనేత మగ్గాన్ని ఏర్పాటుచేసి పట్టుచీరల తయారీ విధానాన్ని వివరించారన్నారు. దీంతో ఆయనకు జాతీయ ఆవార్డు రావడం దక్కిందన్నారు. దీంతో డిజైనర్ ను కలెక్టర్ శనివారం ధర్మవరంలో ఆయన ఇంటికి వెళ్లి అభినందించి శాలువాలతో సత్కరించారు. మీలాంటి కళాకారులు వల్ల ధర్మవరంను, సత్యసాయిజిల్లాను ఉన్నతస్థానంలో నిలపాలని కలెక్టర్ డిజైనర్ నాగరాజుకు తెలిపారు. అనంతరం కంప్యూటర్లో డిజైనింగ్ చేసే విధానం, డిజైన్ గ్రాఫ్, డిజైన్స్ ప్రింటింగ్, తదితర విషయాలను డిజైనర్ ద్వారా కలెక్టర్ తెలుసుకున్నారు. కలెక్టర్ వెంట తహశీల్దార్ సురేశ్ బాబు, ఏడీఓలు సుబ్బానాయుడు, మున్సిపల్ కమిషనర్ వెంకటరమణయ్య, టీడీపీ నాయకులు కమతంకాటమయ్య, పరిశేసుధాకర్, బీమనేని ప్రసాద్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## పేరూరు ప్రాజెక్ట్ పై భారీ వాహనాలు వెళ్తే సీజ్ తప్పదు

**మొదటిపేజీ తరువాయి...** పర్యటిస్తూ రాష్ట్రం స్వచ్ఛంగా ఉండేలా క్షేత్ర స్థాయిలో పర్యటిస్తున్నారన్నారు. అంత పెద్ద వ్యక్తి వచ్చి చెప్పినా కూడా మార్పు రాకపోవడం సరైంది కాదని.. ప్రజలంతా పరిశుభ్రతకు సహకరించాలని కోరారు. అలాగే పేరూరులో బాల్య వివాహాలు ఎక్కువగా జరుగుతున్నట్టు ఫిర్యాదులు వస్తున్నాయని, వీటిలో మార్పు రావాలని, ఎవరైనా ఇలాంటి వాటిపై సమాచారం ఇవ్వాలన్నారు. అలాగే స్థానికంగా ఉన్న పాఠశాలలు, కళాశాలల్లోనే మన పిల్లల్ని చదివించేలా నాయకులు చొరవ తీసుకోవాలని ఎమ్మెల్యే సునీత సూచించారు.

**జలధార కార్యక్రమం ద్వారా నీటి వనరులను పరిరక్షించుకుందాం :**

జలధార కార్యక్రమం ద్వారా మన ప్రాంతంలోని ప్రాజెక్టులు, చెరువులను బాగు చేసుకోవడంతో పాటు నీటి వనరులను పరిరక్షించుకుందామని ఎమ్మెల్యే పరిటాల సునీత పిలుపునిచ్చారు. పేరూరు ప్రాజెక్టు, పెద్ద చెరువు, చిన్నచెరువులను ఎమ్మెల్యే సునీత పరిశీలించారు. స్థానిక మండల నాయకులు, కార్యకర్తలతో పాటు అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆయకట్టు క్రింద సాగు కోసం సౌకర్యాల కల్పనలో భాగంగా చిన్న చెరువు దగ్గర గేట్లను, జంగల్ క్లియరెన్స్ ను పరిశీలించారు. డ్యామ్ కట్ట పైన గ్రావెల్ రోడ్డు, కుడి, ఎడమ తూముల రిపేరు, కంపచెట్లు తొలగింపు, పూడికతీత, రాతి పిచింగ్ పేరూరు పెద్ద చెరువు, చిన్న చెరువుల తూము రిపేరి, కట్టలకు ఇరువైపులా కంప చెట్లు తొలగించుట, పూడిక తీత, పంట కాలువ పూడికతీత, ఫీడర్ ఛానల్ కంపచెట్ల తొలగించుట, పూడికతీత వంటి పనులు చేపట్టేలా ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆదేశించారు. ఇప్పటికే ఈ కార్యక్రమంపై జిల్లా కలెక్టర్, కమిషనర్ సూచనలు చేశారన్నారు. ఇప్పటి వరకు మండల పరిధిలో దాదాపు 20పనుల వరకు ఉన్నాయని, వీటిని జిల్లా కలెక్టర్ ఆమోదిస్తే పనులు ప్రారంభించవచ్చున్నారు. వీటికి నిధులు వచ్చేలా చూస్తామని ఎమ్మెల్యే సునీత తెలిపారు. అదే సమయంలో ప్రాజెక్టుపై భారీ వాహనాలు వెళ్లడం వలన ఇబ్బంది వచ్చే పరిస్థితి ఉందని, తమకు రైతులు, ప్రాజెక్టు శ్రేయస్సే ముఖ్యమని, ఇక పై అలాంటివి ఇక్కడ వాహనాలు వెళ్తే సీజ్ చేయాలని ఎమ్మెల్యే సునీత ఆదేశించారు.

## అనవసర సిసెక్షన్లు తగ్గించాలి- కలెక్టర్ శ్యామ్ ప్రసాద్


సి సెక్షన్ ఆడిట్ సమీక్ష నిర్వహిస్తున్న దృశ్యం



**శ్రీ సత్య సాయి జిల్లా వైద్యము ఏప్రిల్ 18 ప్రభాతవార్త:**

జిల్లాలో అనవసర సిజేరియన్ (సిసెక్షన్) ప్రసవాలను తగ్గించి, సాధారణ ప్రసవాలను ప్రోత్సహించాలని జిల్లా కలెక్టర్ ఎ. శ్యామ్ ప్రసాద్ అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్‌లోని పీజీఆర్ఎస్ హాల్లో నిర్వహించిన సిసెక్షన్ ఆడిట్ సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రైవేట్ ఆసుపత్రుల్లో సిసెక్షన్ రేటు 202223లో 48.42 ఉండగా, 202526 నాటికి 52.67 కు పెరగడంపై కలెక్టర్ ఆందోళన వ్యక్తం చేశారు. ఇది ప్రపంచఆరోగ్యసంస్థ సూచించిన1015 ప్రమాణం తోపోలిస్తే చాలాఎక్కువగా ఉందన్నారు. వైద్యపరమైన అత్యవసర పరిస్థితుల్లో తప్ప సౌకర్యం కోసం సిసెక్షన్లు చేయరాదని స్పష్టం చేశారు. ప్రతి సిసెక్షన్‌కు సంబంధించిన కారణాలను రికార్డుల్లో నమోదు చేయడం తప్పనిసరి అని తెలిపారు. ఎమర్జెన్సీ కాని సందర్భాల్లో సిసెక్షన్ చేయాల్సి వస్తే సీనియర్ ప్రసూతి వైద్యుల రెండో అభిప్రాయం తీసుకోవాలని సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో సిసెక్షన్ రేటు 20 లోపులో ఉండటంపై సంతృప్తి వ్యక్తం చేస్తూ, ప్రైవేట్ ఆసుపత్రులు కూడా సాధారణ ప్రసవాల వైపు మొగ్గు చూపేలాచర్యలు తీసుకోవాలన్నారు. గర్భిణీలను పార్టోగ్రాఫ్ వంటి పద్ధతుల ద్వారా నిరంతరం పర్యవేక్షిస్తూ, సాధారణ ప్రసవంపై వారికి నమ్మకం కల్పించాలని వైద్యులకు సూచించారు. ఈ సమావేశంలో డీఎంహెచ్ఓ డా. ఫైరోజా బేగం, డీసీహెచ్ఎస్ మధుసూదన్, జిల్లా సమన్వయకర్త డా. శ్రీదేవి, డిప్యూటీ డీఎంహెచ్ఓ భాగ్యలక్ష్మి, డా. నాగేంద్ర నాయక్, డా. సునీల్, ఎఫ్‌డీపీ ప్రోగ్రాం అధికారి డా. పద్మజ, డీఈఎంఓ సుబ్రహ్మణ్యం, అధికారులు మరియు వివిధ ఆసుపత్రుల ప్రతినిధులు పాల్గొన్నారు.

## అన్న క్యాంటీన్లు మూసేసి జగన్ పేదల పొట్టకొట్టాడు

**- అన్నా క్యాంటీన్ ప్రారంభ సమయంలో వైసీపీ నాయకులు అడ్డంకులు సృష్టించారు - నేటితో 1000 రోజులు పూర్తి చేసుకున్న ఎన్టీఆర్ అన్న క్యాంటీన్ - మంత్రి సవితను ఘనంగా సన్మానించిన కూటమి నాయకులు**


అన్న క్యాంటీన్ వద్ద కేక్ కట్ చేస్తున్న మంత్రి సవిత.

**పెనుకొండ ఏప్రిల్ 18 ప్రభాతవార్త**

అన్న కాంటీన్లు మూసేసి జగన్మోహన్ రెడ్డి పేదల పొట్ట కొట్టారని మంత్రి సవిత తెలిపారు. శ్రీ సత్యసాయి జిల్లా, పెనుకొండ మండల కేంద్రంలో మంత్రి సవిత సొంత నిధులతో ప్రారంభించిన ఎన్టీఆర్ అన్నా క్యాంటీన్ 1000 రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా శనివారం ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి సవిత క్యాంటీన్ వద్ద కేక్ కట్ చేసి ఆనందం వ్యక్తం చేశారు. అనంతరం అక్కడికి వచ్చిన ప్రజలకు భోజనం వడ్డించి సేవా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ అన్నా క్యాంటీన్లను మూసివేసి జగన్మోహన్ రెడ్డి పేదల పొట్ట కొట్టారని అని విమర్శించారు. బడుగు, బలహీన వర్గాల సంక్షేమం కోసం నందమూరి తారక రామారావు తెలుగుదేశం పార్టీని స్థాపించారని, ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లడమే తమ లక్ష్యమని తెలిపారు. గతంలో నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో పెద్ద ఎత్తున అన్నా క్యాంటీన్లు ప్రారంభించి పేదలకు తక్కువ ధరకే భోజనం అందించారని ఆమె గుర్తుచేశారు. ప్రతిపక్షంలో ఉన్న సమయంలో కూడా పేదల ఆకలి తీర్చాలనే ఉద్దేశంతో రూ.5కే భోజనం అందించేలా సొంతంగా క్యాంటీన్లు నిర్వహించామని పేర్కొన్నారు. నేటితో 1000 రోజులు పూర్తి కావడం ఆనందకరమని అన్నారు. అన్నా క్యాంటీన్ ప్రారంభ సమయంలో వైసీపీ నాయకులు ఎన్నో అడ్డంకులు సృష్టించారన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీ ప్రకారం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రభుత్వం ఏర్పడిన రెండు నెలల్లోనే అన్నా క్యాంటీన్లను పునఃప్రారంభించి పేదల ఆకలి తీర్చారని వివరించారు. ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా 267 అన్నా క్యాంటీన్ల ద్వారా నిరుపేదలకు రూ.5కే భోజనం అందిస్తున్నామని తెలిపారు. అలాగే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జన్మదినం సందర్భంగా పెనుకొండలో అధికారికంగా అన్నా క్యాంటీన్ ప్రారంభించనున్నట్లు మంత్రి సవిత వెల్లడించారు. అదే విదంగా త్వరలో గోరంట్ల మండలంలో కూడా సొంత నిధులతో ప్రారంభిచనట్లు మంత్రి సవిత తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక కూటమి నాయకులు, కార్యకర్తలు మరియు ప్రజలు పాల్గొన్నారు.

## టీడీపీ రాష్ట్ర కార్యదర్శిగా నిమ్మల అంబరీష్.


కర్ణాటక సరిహద్దులో ఘన స్వాగతం పలుకుతున్న పార్టీ శ్రేణులు.

**మొదటిపేజీ తరువాయి...** పదవులు పొందగలిగారు. నిమ్మల లోని చురుకైన నాయకత్వ లక్షణాలు గమనించిన ముఖ్యమంత్రి ఎన్టీఆర్ నిమ్మలకి మంత్రివర్గంలో చోటు కల్పించారు. నానాటికి మారిన రాజకీయ పరిస్థితిలో నిమ్మల కిష్టప్ప రెండుసార్లు పార్లమెంట్ సభ్యుడిగా బాధ్యతలు చేపట్టారు. అనంతరం కొత్తనీరు పార్టీలోకి రావడం పాత నీరు పక్కకు పోయినట్లు సుమారు 25 ఏళ్ల పాటు ఎలాంటి పదవులు లేకున్నా పార్టీని అంటిపెట్టుకుని ఉన్నారు. అడపదడపా అధిష్టానం పై అలకబూనడం, అధినేత ఓదార్చడం లాంటి సంఘటనలు చోటుచేసుకున్నా ఎటువంటి పరిస్థితిలోను పార్టీని వీడలేదు. ఇంతలోగా ఆయన ఇద్దరు కుమారులు సైత్గం పూర్తిస్థాయిలో పార్టీ కార్యకలాపాలు నిర్వహించారు. ఈ కుటుంబం పార్టీ జాతీయ కార్యదర్శి లోకేష్ దృష్టిని ఆకర్షించింది. 2024 ఎన్నికలలో పుట్టపర్తి అసెంబ్లీ స్థానం టికెట్ కోసం నిమ్మల గట్టిగా ప్రయత్నించారు. అమరావతి వెళ్ళి అధినాయకుడు చంద్రబాబును, యువ నాయకుడు లోకేష్ నుకలసి టికెట్ఆశించారు. టికెట్ ఇవ్వకపోవడంతో అధిష్టానంపై అలకబూనారు. కాగా బుజ్జగించిన చంద్రబాబు అధికారం ఖచ్చితంగా మనకే వస్తుంది... మందిరోజులు వస్తాయి ఓపిక పట్టాలని సూచించారు. బాబు హామీతో నిమ్మల శాంతించారు. శుభఘడియ కోసం ఎదురు చూశారు. శుభఘడియ రానే వచ్చింది. నిమ్మల కుమారుడు అంబరీష్ గతంలో జరిగిన నారాలోకేష్ యువగలం పాదయాత్రలో ఆయనతో కలసి ఎక్కువ రోజులు పాల్గొన్న సంగతి విదితమే.. ఈ నేపథ్యంలో నిమ్మల కుటుంబం పార్టీకి అందించిన సేవకు గుర్తింపు లభించింది. ఇందులో భాగంగా నిమ్మల కుమారుడు అంబరీష్ కు నేడు టీడీపీ రాష్ట్ర కార్యదర్శి పదవి ఇస్తూ అధిష్ఠానం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నేపథ్యంలో అంబరీష్ బెంగళూరు నుండి స్వగ్రామం అయిన గోరంట్ల పట్టణానికి వస్తుండగా ఆయనకు కోడికొండ చెక్ పోస్ట్ వద్ద భారీ స్వాగతం లభించింది. కార్యకర్తలు, అభిమానుల హర్షాతిరేకాలు మిన్ను ముట్టాయి. వందలాది వాహనాలలో అంబరీష్ కు ఎదురేగి ఘనస్వాగతం పలికారు. భారీ ఎత్తున బాణసంచా పేల్చి మిఠాయిలు పంచిపెట్టి సంబరాలు చేసుకున్నారు. సుమారు 20 ఏళ్ల అనంతరం నిమ్మల కిష్టప్ప ఇంటికి పూర్వవైభవం దక్కింది. కాగా అంబరీష్ కు ఈ పదవి దక్కడం పట్ల పార్టీ కార్యకర్తలు, అభిమానులు, బంధువులు, మిత్రులు ఆయనకు అభినందనలు తెలియజేస్తూ హర్షం వ్యక్తం చేశారు. కుడికొండ చెక్పోస్ట్ వద్ద నుంచి గోరంట్లలోని నిమ్మల కిష్టప్ప ఇంటి వరకు వందలాది వాహనాలతో ర్యాలీ నిర్వహించి, డీజే శబ్దాలతో బాణా సంచా పేల్చుతూ ఘన స్వాగతం పలికారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ సుబ్రహ్మణ్యం, పసుపులేటి శ్రీనివాసులు, గాజుల వేణుగోపాల్, చంద్రశేఖర్, కక్కల రఘునాథరెడ్డి, గౌరాపురం శ్రీనివాసులు, గిద్దలూరి రామ్మోహన్, అంపయ్య, వెంకట రంగారెడ్డి, గంగిరెడ్డి, కట్టా నారాయణ, కట్టా రామచంద్ర, గోల్డ్ షాప్ రామాంజనేయులు, డీలర్ రమేష్, కర్ణ సోము, నవీన్, టైలర్ లక్ష్మీనరసింహ తదితరులు పాల్గొన్నారు.

## కూలీలు పని వేళల్లో జాగ్రత్త పాటించండి

**కనేకల్, ఏప్రిల్ 18 ప్రభాతవార్త**

కనేకల్ మండల పరిధిలోని గరుడ చేడు గ్రామంలో ఉపాధి హామీ పథకం కింద జరుగుతున్న పనులను ఎంపీడీవో విజయసింహారెడ్డి శనివారం తనిఖీ చేశారు. ఈ కార్యక్రమం ఏపీఓ సుధాకర్ ఆధ్వర్యంలో నిర్వహించబడింది. ఈ సందర్భంగా పనుల్లో నిమగ్నమైన కూలీలకు ఓఆర్ఎస్ ప్యాకెట్లను పంపిణీ చేశారు. పెరుగుతున్న ఉష్ణోగ్రతల దృష్ట్యా కూలీలు వడదెబ్బకు గురికాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను అధికారులు వివరించారు. ముఖ్యంగా తరచుగా నీరు తాగడం, తల కప్పుకోవడం, విశ్రాంతి తీసుకోవడం వంటి సూచనలు చేశారు. అలాగే జలధార కార్యక్రమం ద్వారా నీటి సంరక్షణ ప్రాముఖ్యతను వివరించి, నీటిని ఆదా చేయాలని కూలీలతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో విభాగం, సానిటేషన్ శాఖ సిబ్బంది మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.

## నీటి వనరుల పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత - మంత్రి సవిత


స్వచ్ఛభారత్ ప్రతిజ్ఞ చేయిస్తున్న మంత్రి సవిత


చెరువును శుభ్రం చేస్తున్న మంత్రి సవిత

**పెనుకొండ ఏప్రిల్ 18 ప్రభాత వార్త**

నీటి వనరుల పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అనీ మంత్రి సవిత తెలిపారు. శనివారం పట్టణంలోని భోగసముద్రం చెరువు వద్ద జలం-జీవం" అనే ప్రధాన నినాదంతో స్వర్ణాంధ్ర- స్వచ్ఛాంధ్ర కార్యక్రమం నగర పంచాయతీ కమిషనర్ సతీష్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మంత్రి సవిత పాల్గొని భోగసముద్రం చెరువు శుభ్రతకు శ్రీకారం చుట్టారు. భోగసముద్రం చెరువులో విస్తృత స్థాయిలో శుభ్రత కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో మంత్రి సవిత స్వయంగా శుభ్రతను చేపట్టారు. చెరువులోని చెత్తను తొలగించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, నీటి వనరుల పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని, "జలం ఉంటేనే జీవం ఉంటుంది" అనే భావనను ప్రజల్లో నాటేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. చెరువులు, కాలువలు శుభ్రంగా ఉంచడం ద్వారా పర్యావరణ పరిరక్షణతో పాటు ప్రజల ఆరోగ్యాన్ని కాపాడవచ్చని ఆమె పేర్కొన్నారు. అనంతరం అధికారులు, స్థానిక ప్రజలతో కలిసి స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రజలు, యువత పాల్గొని శుభ్రతకు తమ మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర యాదవ కార్పొరేషన్ డైరెక్టర్ కేశవయ్య, నగర పంచాయతీ కమిషనర్ సతీష్ కుమార్, మున్సిపల్ అధికారులు, మెప్మా సీవో సాధికాభాను, సచివాలయం సిబ్బంది, బిజెవిపిఎస్ కమిటీ సభ్యులు, పెనుకొండ అర్బన్ టీడీపీ కన్వీనర్ శ్రీరాములు, పట్టణ మహిళా అధ్యక్షురాలు రమణమ్మ, టిడిపి నాయకులు త్రివేంద్ర, బాబుల్ రెడ్డి, కృష్ణమూర్తి, బిజెపి నాయకులు రామకృష్ణ, టిడిపి నాయకులు సుబ్రహ్మణ్యం, సోము, సౌకత్, పులగూర శ్రీనివాసులు, మల్లికార్జున, నరేంద్ర, నంజుండ, ప్రభంజన్ స్వామి, చంద్రాయుడు, జనసేన శ్రీదేవి ఆర్పీలు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాల అమలులో వేగం పెంచండి

**జిల్లా కలెక్టర్ ఏ.శ్యామ్ ప్రసాద్**


వీడియో కాన్ఫరెన్స్ లో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్

**శ్రీ సత్యసాయి జిల్లా, ఏప్రిల్ 18, ప్రభాతవార్త ప్రతినిధి**

కలెక్టరేట్ లోని వీడియో కన్ఫారెన్స్ హాలు నందు జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ శనివారం వివిధ ప్రభుత్వ పథకాలు మరియు పరిపాలనాంశాలపై జిల్లా అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సమావేశంలో ముఖ్యంగా ఉపాధి హామీ, గృహనిర్మాణం, తాగునీటి సరఫరాపై కీలక ఆదేశాలు జారీ చేశారు. జిల్లాలో జనగణన ప్రక్రియకు సంబంధించి ఎన్యుమరేటర్లు, సూపర్వైజర్ల శిక్షణను ఏప్రిల్ 25లోగా పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఏప్రిల్ 16 నుండి ఖిసెల్ఫ్ ఎన్యుమరేషన్ఖి ప్రక్రియ ప్రారంభమైందని, దీనిపై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. జిల్లాలో ఉపాధి హామీ పనుల లక్ష్యాన్ని చేరుకోవడంలో భాగంగా ప్రతి మండలం నుండి కూలీల సంఖ్యను పెంచాలని ఆదేశించారు. ప్రస్తుతం జిల్లా సగటు 47.23 శాతంగా ఉందని, దీనిని మెరుగుపరచాలని అధికారులకు సూచించారు. సోలార్ విద్యుత్ పథకం కింద రిజిస్ట్రేషన్లను పెంచి, అర్హులైన వారందరికీ సబ్సిడీ అందేలా చూడాలని విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు. వేసవి దృష్ట్యా జిల్లాలో తాగునీటి ఎద్దడి రాకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని, ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో నీటి సరఫరాపై ప్రత్యేక నిఘా ఉంచాలని సూచించారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కారంలో వాట్సాప్ గవర్నెన్స్ ను సమర్థవంతంగా వినియోగించుకోవాలని అధికారులను కోరారు. ఈ సమీక్షా సమావేశంలో డిఆర్ఓ విజయసారధి, ఆర్డీఓలు, ఇతర జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

## శక్తి యాప్ మీ మొబైల్‌లో ఉంటే గన్‌మెన్‌లా కుటుంబ సభ్యుడు తోడున్నట్టే..!

**-మహిళా పోలీస్ స్టేషన్ డీఎస్పీ మహబూబ్‌బాషా, గుంతకల్లు డీఎస్పీ శ్రీనివాసులు**
**-పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మహిళలు, బాలబాలికల భద్రతపై అవగాహన కార్యక్రమం**
**-శక్తి, స్త్రీరక్ష, డయల్ 100, 122, 1098, సైబర్ క్రైం 1930 ఉపయోగాలపై అవగాహన**



అవగాహన కార్యక్రమంలో మాట్లాడుతున్న అనంతపురం మహిళా పోలీస్ స్టేషన్ డీఎస్పీ మహబూబ్‌బాషా , మాట్లాడుతున్న గుంతకల్లు డీఎస్పీ శ్రీనివాసులు


హాజరైన మహిళలు

**ఉరవకొండ, ఏప్రిల్ 18 ప్రభాతవార్త**

ఆడవాళ్లు తమ మొబైల్ ఫోన్లలో శక్తి యాప్ ఇన్‌స్టాల్ చేసుకుంటే బయటికి ఎక్కడికెళ్లినా గన్‌మెన్‌లా కుటుంబ సభ్యుడు వెంట ఉన్నంత పూర్తి రక్షణ లభిస్తుందని అనంతపురం మహిళా పోలీస్ స్టేషన్ డీఎస్పీ మహబూబ్‌బాషా అన్నారు. పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో మహిళలు, బాల బాలికల భద్రతపై ఉరవకొండ పట్టణంలోని రామలింగ చౌడేశ్వరి దేవాంగ కళ్యాణ మండపంలో శనివారం ఉరవకొండ సీఐ మహానంది అధ్యక్షతన అవగాహన కార్యక్రమం జరుగగా ఆయనతోపాటు గుంతకల్లు డీఎస్పీ శ్రీనివాసులు ముఖ్య అతిథులుగా, ఐసీడీఎస్ ప్రాజెక్టు ఉరవకొండ సీడీపీవో శ్రీదేవి, ఎంపీడీవో రవి ప్రసాద్, కూడేరు సీఐ రాజు, మహిళా పోలీస్ స్టేషన్ సీఐ వెంకటేశ్వర్లు, ఉరవకొండ సర్కిల్‌లోని వివిధ పోలీస్ స్టేషన్ల ఎస్ఐలు అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మహిళా పోలీస్ స్టేషన్ డీఎస్పీ మహబూబ్‌బాషా మాట్లాడుతూ పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో 3 నెలలపాటు ఈ అవగాహన కార్యక్రమాలు కొనసాగుతాయన్నారు. నిర్భయ, దిశ చట్టాలు ప్రత్యేకించి ఏమీ లేవని ఢిల్లీ, హైదరాబాద్‌లో యువతులపై జరిగిన దేశవ్యాప్తంగా సంచలనం రేపిన హత్యాచార ఘటనల అనంతరం మహిళలు, పిల్లల రక్షణకు చట్టాలు మరింత బలపడి, శిక్షలు కఠినతరం అయ్యాయన్నారు. మహిళల రక్షణ కోసం పోలీస్‌శాఖ రూపొందించిన శక్తి యాప్ ప్రతి మహిళ తమ ఫోన్‌లో డౌన్‌లోడ్ చేసుకుంటే అది ఎస్‌వోఎస్ సిస్టమ్‌తో పనిచేస్తుందని ఎక్కడికైనా ఒ ంటరిగా ప్రయాణం చేసే సమయంలో ట్రాక్ మై ట్రావెల్ ఆప్షన్‌ను వినియోగించుకుంటే మీరు నిర్దేశించుకున్న వైపే ప్రయణిస్తున్నారా లేక ప్రమాదంలో చిక్కుకున్నారా అని తెలుసుకోవచ్చన్నారు. ఆపదలో ఉన్నపుడు ఎస్‌వోఎస్ బటన్ నొక్కితే కేవలం 5 నుంచి 10 నిమిషాల్లో పోలీసులు అక్కడికి చేరుకొని మీకు రక్షణనిస్తారన్నారు. శక్తి యాప్ ఆపద్కాలంలో, ప్రయాణ సమయంలో, వివిధ సమస్యలపై పిర్యాదు చేయడానికి వినియోగించవచ్చున్నారు. గుంతకల్లు డీఎస్పీ శ్రీనివాసులు మాట్లాడుతూ మన సంస్కృతితోపాటు, కుటుంబంలో మహిళకు విశిష్టమైన స్థానం ఉందని మహిళలు ఇటు సమాజాన్ని, అటు కుటుంబాన్ని చక్కదిద్దే శక్తిసామర్థ్యాలు కల్గిన వారన్నారు. కుటుంబంలో కలతలు వచ్చినా, ఎవరైనా వేధింపులకు గురవుతున్నా, పని ప్రదేశంలో ఇబ్బందులు పడుతున్నా పోలీసులకు పిర్యాదు చేస్తే తొలుత కౌన్సెలింగ్ నిర్వహించి ఆపై అవసరమైతే కేసులు నమోదు చేసిన న్యాయం చేయడం జరుగుతుందన్నారు. మహిళలు, చిన్నపిల్లల రక్షణకు పోలీస్‌శాఖ అత్యధిక ప్రాధాన్యతనిస్తోందని అర్ధరాత్రి సమయంలోనైనా పోలీస్ సేవలను నిరభ్యంతరంగా వినియోగించుకోవచ్చన్నారు. పిల్లలకు మొబైల్ ఫోన్లు ఇవ్వొద్దని, వారి నడవడికలపై నిఘా ఉంచాలన్నారు. ఈ సందర్భంగా శక్తి, స్త్రీరక్ష, డయల్ 100, 122 సేవల గూరి చ అవగాహన కల్పించారు. సీడీపీవో శ్రీదేవి, ఎంపీడీఓ రవిప్రసాద్ మాట్లాడుతూ అనాథ పిల్లలు, బాలికల కోసం జిల్లా కేంద్రంలో ఐసీడీఎస్ బాలసదన్ ఉందన్నారు. గృహహింస నిరోధక చట్టం, బాల్య వివాహాల నివారణ చట్టం తదితరాలను వివరించారు. సీఐలు వెంకటేశ్వర్లు, మహానంది, రాజు మాట్లాడుతూ పిల్లలకు మొబైల్ ఫోన్లు ఇవ్వొద్దని అది వ్యసనంగా మారి ఎన్నో దుష్పరిణామాలు సంభవిస్తున్నాయన్నారు. ముఖ్యంగా యువతులు సోషల్ మీడియాను వినియోగించే సమయంలో జాగ్రత్తలు పాటించకపోతే కేటుగాళ్ల ట్రాప్‌లోపడి లేని సమస్యలను కొని తెచ్చుకుంటారన్నారు. సైబర్ నేరాలపట్ల జాగ్రత్తగా ఉండాలని ఖాతాల్లో డబ్బులు గల్లంతైనా వెంటనే సైబర్ క్రైమ్ నంబర్ 1930కు పిర్యాదు చేయాలని వివిధ అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఉరవకొండ, విడపనకల్లు, వజ్రకరూరు, పాల్తూరు ఎస్ఐలు జనార్ధననాయుడు, ఖాజాహుసేన్, నాగస్వామి, మురహరి తదితరులు పాల్గొన్నారు.